రిజిష్టరు నెం. యం. 3289 విడిప్రతికఅణా రిజిష్టరు యర్. నెం. 45

# గోలకొండపత్రిక

102781

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ జనవరి ౨౫వ తేది ౧౯౩౭ సోమవారము అర్ధ సం॥ చందా ౩

ట్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్.

సంపుటము ౧౧ శా శ ౧౮౫౮ = శ్రీధాతసం॥ పుష్యశు॥ ౧౨ సోమవారము = ౧౩ జమాదిలావల్ ౧౩౫౫ హి. సంచిక ౭౧

## గొట్టెదాటు కవిత్వము

శ్రీయుత గంగులశాయిరెడ్డిగారు

కవి నిరంకుశుడనినమాట ఊతగానియు నేకుల నేకవిపరీతార్థము లనేయుచు, కొందరుఛ బోధభంగము, కొందరు వ్యాకరణవిరోధము గా దగాగలవి ఇట్లు అందరన్నితీరుల ఇష్టప్రకార ము సంచరించుచు, ఒకరినొకరు ఎగతాళిసేయు చున్నారు.

వెనుకటి వర్ణనలన్నియు వెనుకకుద్రొక్కి ప్రస్తుతపరిస్థితుల బాగుగ వాగడుట బాగనికొం దరిమతము. కాని సనాతనాచారముల వదలిన యెడల, జాతిభ్రష్టులమగుదుమని వగచువారు కొందరు, పూర్వధర్మములు పూజ్యమే గాని అను వికమార్గముల కౌదర్శములుకావలెనని కోరు వారుకొందరు, చెప్పవలసిన కవిత్వమంతయు మనపూర్వులే చెప్పినారు, కావునవారికంటె మన మెక్కువ జెప్పలేమని వాదులాడువారుకొం దరు, అదిసరే, దానినే తారుమారుజేసి క్షీరస ముద్రమువకుబదులు, పసుపునీటిసముద్రమును, భారతీయులెగ్గించి పరిణయావారని వ్రాయుదని యు, భారతాదుల పఠనమానియో లేక చదు వుచో, ప్రసం . చర్చిల [illegible] యుడనియు, వానిలో కావలసినన్ని [illegible] మరికొందరు వ్రాయుదురు

అయితే అన్యభాష అభ్యసింపనివారికావశ మలభింపదు. గాన మాతృభాషలోనికి పరదేశ చరిత్రలు మరియాధునికావ్యలక్షణములు భా షాంతరము సేయుడని దేశీయులాశించ చున్నా రు. కొట్టి పాశ్చాత్యభాషాపండిత ప్రకాండు లావని బూనుటయుక్తము.

ఇక ఒకమాతృభాషనే అభ్యసించినకవులు తమ ఉద్రేకోత్సాహములను అణచిపెట్టుడని యెవరుశాసించరు. సలక్షణమగు పద్యములోన రికహా వచనమో వ్రాయవచ్చును. ఎటువంటిపు స్తకములు వ్రాయవలెననిప్రశ్న. పెద్దబాలశిక్ష వ్రాసినకవినివరైన త్రోసివేయగలరా? బాలు ల నే పిల్లలను పెద్దల కుపయుక్తమైన గ్రంథము లె న్నియో వ్రాయవలసియున్నవి. ప్రస్తుతమువా చకములు పదునారు తీరులుండవచ్చును. అవి బాలచరిత్రకి [illegible] పూజ అనను ను అష్టోత్తర శతనామావళిచే అప్పనారంభము చేసి. సహస్రనామావళిచే సత్కరించుట స ర్వోత్తమము, [illegible] పలుగాగుల [illegible] [illegible] [illegible]

[illegible]

పరిశ్రమ, నాకసంబంధ, ప్రబోధ, పుణ్యబోధ. పురుషార్థ. శృంగారస, భాషాంతర, మహాత్మ్య మర్యాద, మితిబోధ. మిత్రవాక్య, యోగ, యాచన, రాజకీయ, శాక్య, లోకోక్తవిద్యా విజ్ఞాన, వివేక, వృత్తిరహస్య, వైద్య వ్యాకర ణవ, వ్యవసాయ, వర్తక, వ్యవహారశాస్త్ర, సం గీత, సంగ్రహ. సాంఘిక, సాహిత్యమున్నగువ వి. పైపేరుల చివరవాచకములులేక వాఠములు. బోధ, శిక్ష మొదలగునవి గుంరిచి పేరునకుదగి నవిషయములు వ్రాసి యొక పుస్తకములో కవి తాద్దేశ్యము ముగియనియెడల రెండుమూడుభాగ ములు విభజింపవలెను సాధ్యమైనంతవరకు చి న్నచిన్నవాక్యములతో చిన్నచిన్నవ్యాసములు [illegible] గ్రంథము ముగించి తక్కు వవెలలపై విక్రయించేప్రయత్నము చేయవలెను

కొందరు వచనము. కొందరుద్విపద, కొ దరుగీతములు, కొందరుసీసములు, కొందరువృ త్తములు, ఎవరివాక్శక్తి ఏరీతిప్రవహించునో ఆ విధముగా నడువవలెను కాని సమస్తవృత్తములు వ్రాసినవాడె కవియనియు శ్రీప్రసర్వము ముం దరబెట్టికొనిన "చేటపిట్ట, వేటపిట్టరెండుబొమ్మ లు" వాచకములేగాక నాటకములు, నవలలు, ప్రబంధములు, ప్రహసనములు. విమర్శనలు, శ తకములు, [illegible] చెరువులు, యక్షగానములు, భిక్షుకులపాటలు (తందానకథలు) శ్రీప్రజుపా ములు పనులుసేయుచు పాడేపాటలు, ఉయ్యా లపదములు, ఏలలు,కీర్తనలు, మంగళహారతులు మొదలైనవన్నియు రచించవచ్చును. అందరు లోకోపకారులే, అందరుకవులే. కానిరసము లబ్బట్టి యుత్కృష్టములుండును. ఆరసములుకవి పూర్వజన్మ తపఃఫలమనికొందరు, ప్రయత్నఫల మనికొందరందురు.

ఇక చెప్పవలసిన దొకటేమాట కవిత్వము ప్రపంచమునకు ప్రస్తుతమక్కరకువచ్చే ప్రబో ధముగానుండవలెను ఆమేలుకొల్పులు పరోప కారధురీణులైన బ్రాహ్మణులకు, రాజ్యకాంక్ష సేయురాజులకు, సత్యాన్వేషకులైన సాహుకా ర్లకు, దేశసేవచేయు దేశభక్తులకు పెక్కుచిక్కు లలో జిక్కి తిన్నివారణోపాయముల వెదకుచు న్న నానా వృత్తుల వారి కి కా వ లె ను. నాటికి నేటి మం ది చే వ [illegible] బడినదై పల్లెల ప్రాణమై వర్తకులాభనష్టములకు లు చేయుదియై రాజ్యమునకువెన్నెముకయైన వ్యవ సాయము నేకవియైన కన్నెత్తిచూచెనా? వ్యవ సాయికులయవస్థల వర్ణించెడి కావ్య మొక్కటి యున్నది. పాశ్చాత్యభాషావిదులదృష్టి పడి మటివైపు ప్రసరించును వంస్కృతభాషావిదు లు కాళిదాసాదికవుల ముక్కాలెవని కోరుచుం దురు, ఏచరిత్రగాని, వ్రాతవలయునన మ హారాష్ట్రలో లేకరాజపుత్రులో మనకు కావలె [illegible] కొరకు కొండవీటిదుర్గములో వెదకి

వలెను. క్రొత్తపేరులు క్రొత్త యోధులు మన మెంగవువచ్చుకొను రెండులకు? ఓరుగల్లుకోట, హంపీవిజయనగరము, ఎల్లోరా అజంటాగుహ లు మొదలగునవి పనకములముందటి మేటియై యున్నవి నిజాంరాష్ట్రమంతటికి [illegible] మైన మెదకుజిల్లాలోచూడుడి, రెండుమూడు వందల యేండ్లక్రిందట, మహారాష్ట్రులకు వ [illegible] తెలివిధముగాసంరక్షించి రో ఆయాగ్రామములలోటలు బురుజులు మొద లైనవెల్లమనకు పౌరుషములు జెప్పుచున్నవి తెలం గాణయంతట దేదీప్యమై యుమారమున్న వీరక్ష [illegible] పకు [illegible] మన ఆ [illegible] పరిచేరములనగు [illegible] ములకో నాస్వదృష్టి కగోచరము కవిసోదరు లారా! మొదట మన గ్రామములను, [illegible] ర్వాత మనరాష్ట్రములోనున్న విషయముల నెర సుకు పర్చుత్సాహపడి ప్రబోధించుడి అప్పుడె మనకు దేశమాహాత్మ్యమువిమర్శల మురుయు ఎందరో రాములు, భీములు కాన్పించెదిరను

లందున్నారు. మరియెందరో [illegible] మరుగుపడిపోయిరి. పోగలరు [illegible] గాక! సత్కవులారా! [illegible] ములనన్వేషించుడి. మనకద్దలేని నికొరకు [illegible] లతో నెరవుతీసుకొనవచ్చును

[illegible] నామములలీలలు లేని ప్రబంధములు [illegible] [illegible] పాసనయ్యాలేకా [illegible] పరంపరా న్యాయము" అప్రస్తావము, [illegible] [illegible]

[illegible]

అవనేపే [illegible]

నిజాంరాష్ట్ర ప్రభుత్వము వారి విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు.

HEHNED

Cooking Plate

ఎలక్ట్రిక్ వంటకుంపటి

దీనిని నుపయోగించి పురాతన పద్ధతుల వలన గలుగు పొగబాధను, మంటబాధను, పారద్రోలుడు.

చూచుటకు దయచేసి

బిజిలిమహల్ నకు రండి బషీరుబాగ్ రోడ్.

TEL.No 126

మొగలాయీకథ

# జహాంగీరుచక్రవర్తి న్యాయాభిలాష

[కొండపాక కనకయ్యగారు]

ఈ ప్రాచీనకథ జహాంగీరుచక్రవర్తి జమానా యొద్దదియయియుండవచ్చును. శత్రువుల పేరుతోగాన [illegible] ప్రజాసామాన్యములో ప్రభుభక్తి [illegible] ప్రజలయొక్క అత్యంతానురాగము [illegible] కడుపునిండా భుజించి కదలకుండా మెదలకుండా గాఢనిద్రాముద్రితులై యున్న ఆ కాలములో [illegible] అంతా నిశ్శబ్దముగా కాలచక్రము నడుచుచున్నది.

అప్పుడు అనపుజా లాహోరులో గవర్నరు. జహాంగీరుచక్రవర్తి [illegible] గవర్నరు [illegible]

[illegible]

ఆనంతరము పలిమహమ్మదుఖాన్ [illegible]

[illegible]

మొదటిపేజీ తరువాయి

[illegible]

ఐశ్వర్యంబు [illegible] కవిత్వం [illegible]

[illegible]

## అభినందనము

(మంచాళ సుదర్శనాచార్యులుగారు)

మ. తెలుగుం [illegible]

[illegible]

## ఐదవ ఆంధ్రమహాసభా సమావేశము

(కే. వి. [illegible] శర్మగారు)

[illegible]

# బహిరంగ విజ్ఞప్తులు

## మెదకు భజన సమాజము

### సాక్షికి హితవు

"మెదకు భజనసమాజముగతి" యను శీర్షికతో యీనెల …తేదీన గోలకొండపత్రికలో ప్రకటించినవ్యాసములో చాలాఅసత్యములు కలవు. మెదకు భక్తసమాజమును ప్రథమమున యంది భావు గారును వారిప్రోత్సాహమునకు వారి స్నేహితులును స్థాపించిరి. వారి ఆశ్రయమువలన నవే గోపాలరావు వగదీవకరు గారు భజన చేయుటకు పాలుపుచ్చుకొని ధర్మము చేసిరి. వారి కృషివలననే సమాజపుసామగ్రి నంతయు మెర్పరచిరి. ఈచందాలుగాక వారి పాటకులు తెప్పు నవసరములవను యితరచందాలవలనను పెట్టు మాప్ప కొనియుండిరి. ఆసమాజమేనాటి అర్ధశతాబ్దకెందు పెక్కు సంవత్సరములు ఒహువేడుకగ జరిగెను. సభ్యులును దినదినాభివృద్ధిగాంచిరి. కొన్ని సంవత్సరములనుండి వారు అధ్యక్షులుగా నుండుటచే వారికోరికపై మరియొక అధ్యక్షుని యెన్నుకొనిరి. కాని కొద్దినెలలలోనే కార్యనిర్వాహకులలో కొందరు సమాజమును గురించి వృథాక్షేపణలు చేయుట కలహమునకు కొల్పుతుప్పుటజరగగా దాసుగారు వాటిని సహింపక తమ కార్యనిర్వాహకపదవికిని సభ్యత్వమునకును రాజీనామా యిచ్చి ప్రతీకనివారము జరుగుభజనకు తమవిధిప్రకారము వెళ్లి భక్తులవందరిని ప్రోత్సహించి శ్రేయముంచిరి. ఆ బాకీ అపూర్ణములు …దైయైె చందాలు బాకీలుపెట్టి ఒకరొకరు మానివేసిరి. చందాలు …నూలు గాక యీ, యీల్దనము లేక యు అధ్యక్షులుకూడ నుపేక్షవహించిరి. కాని పాపము ఉపకార్యదర్శిగా నవహించియుండుటచే పెక్కు ప్రయత్నములు చేసి విఫలమనోరథులై దీని కునికినంతయు శ్రీదాసుగారితో మనవిచేసిరి. వీరుభయులును మరికొందరు స్నేహితులును మరలదీనిని వృద్ధిలోనికి తెచ్చుట యెట్లుయని పెద్దప్రొద్దుపోవుచించి యొకరిసహాయముమేమియు కనపడనందున శ్రీదాసుగారును వారిస్నేహితులును ఉదకసాహసించి యింకను ఇదు లాము వ్రతయులును ప్రతినెలయొకరూప్యము ప్రసాగము వగైరా ఖర్చులకుయిచ్చినటుల తాము యీగ్రామములో నున్నంతవరకు సాగించగలందులకు వాగ్దానము చేసిరి. శ్రీమాణిక్యరావుగారు తబలవానికి నెలకొకరూప్యములు ఖర్చుపెకుండా తామే తబల వాయించగలందులకు వాగ్దానము చేసిరి. ఇవన్నియు దాసుగారి ప్రోత్సాహముచే జరిగియుండెను. తరువాతసభ్యులకీ ప్రస్తకుల బట్టదాఖలుచేసి భజనసమాజమునకు "భక్తమండలి" యను పేరుతో ప్రారంభించిరి. దీనికి సంబంధించిన సామగ్రి శ్రీశర్మ రావుగారి యింటివద్ద దాచుచుండెను. ఇటీవల కలహములు దియగుటచే ఆమందిరముగా మాణిక్యరావుగారు తమస్వంత తబలవాయించుచుండిరి. హార్మోనియము కూడా చెడిపోవుటచే దాసుగారు తమస్వంతఖర్చుతో బాగుచేయించి తమయింటివద్ద దాచియుంచి భజనకేతో…తెప్పించెదరు.

[illegible]

దాసుగారు స్పష్టపరచుటచే తీర్మానము ఓడిపోయెను. ఈరెండు కారణములవలన యీ కొత్తగారుకొత్తకొత్తగా దాసుగారిని చేయూతకే దియుతక దూషించి హిందువిద్యార్థులు కొందరిని ప్రోత్సాహపెట్టి వారిలోనొకరిని అధ్యక్షునిగాను నొకరినికార్యదర్శిగా నేర్పరచి "మనము ఇరముభక్తమండలికి సభ్యులుగా చేరి చందాలు కొలదిగొప్పచెల్లించుచు మన యధికారములో జరిపించుచూ మనలోనొకరు కార్యదర్శిగను నొకరధ్యక్షులుగా నుండవలెను. భజనసామగ్రిలో హార్మోనియము దాసుగారింటనుంచుకొను టకెవరధికారమిచ్చిరి అదిమనము నేర్చుకొనుట కుపయోగించవలెను గాన మీరుయింటికితీసుకొని పోవలెను. హార్మోనియము మాస్వాధీనములో నుంచుకొని విస్తృతముగా తెలుపవలెను. పైతీర్మానములు రేపుభజనసమయములో మనమందరము తగ్రీవముగా చెప్పి వారలిందు కియ్యకొనకున్న మనము భజనకుపోరాదు" అని బోధించిరి. కాని అమాయకులగుబాలురు యీవిషయము లెవ్వరికిని తెలపరాదని చెప్పినను కొందరు తమపెద్దలకు చెప్పిచినాట్లుతెలిసి ఈ విషయములు గ్రామములో మనసాదు పెక్కుమందికి తెలిసినవి. రెండవనాడు భజనకు ఎల్లలందరకవోడిపోయిరి. శ్రీసుబ్బయ్యగారితురకని పేక్షతో బాలురు శ్రీకృష్ణరావుగారు అంతయు ఒడినుకొని విషయముపై చెప్పుటకు ధైర్యముచాలకలపోక మధ్యవర్తిచే చెప్పవలసినదిగా తమతీర్మానములు పెంపలిదగా వారలందరిలో వెలిబుచ్చిరి. పెంటనేపైతీర్మానపు తేదీలను సెగిన రామారావుగారు బాలురతో హితవుగా బాలలారా మీరు చందాలెన్నినెలలు చెల్లించెదరు మీపెద్దవారే చందాలుబాకీపెట్టి మానమ్మకము మీరుయిపుడు తమస్వంతపైకముతో నడుపుచున్న దానికి కడుపుకుదురక మీరుమీవలన కొరవన్నా రేమి చేయవలెను యిది పెద్దవారలవలన గాక చెరుకకయిరి. మరల మీరుసభ్యులైె పదవులకొరకు తగవులాడుదురు మీతగవుల నెవరుదీర్చెదరు. భజనసామగ్రి మీలో నెవరైన చెడగొట్ట బాగుచేయుంచుకున్న మీపెద్దలతో పోరాటములో కవలెనా? ఈ సామగ్రి భజనకొరకు

తీర్మానించినారు మీకు శ్రీయుతనగు తెప్పటకేర్పడనేదు మీరు యిష్టమున్న లోగడవలెవచ్చి భజనచేసిపోలేదు, చేతకయిన ఆపైదుకు నృత్యాలనుములను నేర్పుకొనుడు" అని బోధించి శ్రీసుబ్బయ్యగారితో హితోక్తిగా "తాము బాలురనందరకి దుర్బోధలొసంగుచూ యితరుల తర్కించుట తగనిపని లోగడయీవ్యాపములో శ్రీదాసుగారు హార్మోనియము నుపయోగించుకొనుచున్నారు వారికేమియధికారము కలదని తెల్పిరట. ఒక వ్యక్తినిగురించి ఆక్షేపించుటకు తమకేమి యధికారమున్నదో నాయుపయోగించుకొనదలచినవారికి హార్మోనియము శ్రీదాసుగారు మనభక్తమండలికి శ్రోత హార్మోనియము రు 30లు ఖరీదుగలది కొనవలెనని చందాలువేయించి పలుప్రయాసలుపడి సుమారు 3X రూప్యములు సంపాదించిరి మిగతవిరూపా పూర్తిచేయించి కొద్దిరోజులలో మంచిహార్మోనియము తెప్పింపదలచి వారికి మనవియగుగా వాళ్ళతజ్ఞతచెల్పుట? యిటిమందిటల చేయుతగ" దని హెచ్చరించిరి. వెంటనేదాసుగారుబాలురతో "నిమ్మలవమ్మి యీసామగ్రి మీస్వాధీనము చేయగలను మీలోనెవరైనను ముందుకువచ్చినవారి జిమ్మేదారిమీద సాతతబలయు పాతహార్మోనియము మీరునేర్చుకొనుటకిచ్చెద మరలవాటిని మేము ఇచ్చునటులయుంచి వప్పగించవలెను యివిచెడగొట్టినను పోగొట్టినను యీవస్తుముక్రింద నూతనరూపాయల చెల్లించుటకు నేనుసంసిద్ధుడనై ఎవరుముందుకయిన ప్రాత క్రొత్త సామగ్రులన్నియు వారిస్వాధీనపరచ సంసిద్ధుడనైయున్నాను యిపుడు యీకార్యభారము నాయందుండుటచే నేను జవాబుదారి వహించియున్నాను ఆయినను మీలోనెవ్వరొకరు చేతులెత్తుడనగా శ్రీసుబ్బయ్య సోదరులిద్దరుతప్ప మరొకరుకొనవైరి మొత్తముమీద వారికోరికతాపలుపు పలువిధముల తగుబుద్ధినొసంగిరి ఇదికధవరుస

ఈసమాజమునను భక్తమండలికి జైయనిప్రతివారము చెప్పుచున్నారా లేక తామప్రాసిన బాలభక్తసమాజమని చెప్పుచున్నారా — సాక్షిగారూ

• ఈ సమాజపుసామగ్రికి దాసుగారికేమి హక్కునిరాపిరి అధ్యక్షులును కార్యదర్శియు "యీసమాజమునకుపట్ట మాచేతకొదుముంచినను తెల్పినమీరేమాకు పెట్టినపాదునుమీరేమయిన చేయు "డగకోరగాయపుడువారు ముందుకైవారునదుప్రమా ఖర్చుతుచ్చరించునపుడు జవాబుదారి వారికెయున్నదనియేల సాక్షికితోచదోవిచారము

మారత్నటుల యీసామాగ్రిఅంతయు గ్రంథాలయపు పట్టులనిగనక గ్రంథాలయముస్వాధీనముపరచ వలెననికొందరు గ్రంథాలయమునకు చెప్పిరి అందాలు దీనికీలచెల్లించక పెనుకొయిరి ఒకవేళ నిజముగా గ్రంథాలయమునకీయందవలె ననుకొన్నను మీవయక…యు కమలావారికి తెకుండా మరల దాసుగారునీరపోషించుచుండవలెనే వారొకప్పడైన యీపాతుతమును కొనవలెననిగాని ఈ సొత్తులో యితరులకధికారము లేదనిగాని తెలిసియుండలేదే సాక్షిగారిపుద్దేశ్యము ఎల్లలకొరకైన పామగ్రియిచ్చి చెడగొట్టినవాటికి పీయదండుగలు పెట్టవలెననియా, లేక కీచులాడుమనియా! నిజముగా నేర్పుకొను నుద్దేశ్యమున్న చేతులనేల యెత్తరైరి అవీ యున్నవిధముల క్రమయునకఁ వనిష్పరములకొర్చి భగవంతుని కాలక్షేపములకు అనేకవిధముల కోద్పుడుమ ప్రతివారికాసుకు ప్రథమాతిథ్యమునిచ్చుచూ క్రమపడుదాసుగారి నిగురించి సాక్షిగారు పత్రికలలో ప్రకటించుటవిని యీగ్రామములలోను యితరగ్రామముల లోవారిని యెరిగియున్నవారిలో విచారించవి వారువరకుగాన సుబ్బయ్యగారూ అసత్యప్రకటనలు లేనెడి సాక్షిగారూయిక ముందు భగవత్కార్యముల కడ్డుతగులుట శ్రేయస్కరము కాదు ప్రోత్సహించుట కుద్యుక్తులు కండు

ఇట్లు భక్తమండలి శ్రేయోభిలాషి

ఈచర్చ ఇంతటితో ఆపబడుచున్నది ముందీవివాదవిషయము ప్రకటించబడదు

గో ప సం॥

---

## స్త్రీలకు వారసత్వపు హక్కులు

ఇటీవలజరిగిన నిజాంరాష్ట్రఅయిదవ ఆంధ్రమహాసభలో మహిళామతల్లులు స్వాతంత్ర్యవారసత్వపు హక్కులకు మొరపెట్టకొనగా స్త్రీలకు వారసత్వము స్వాతంత్ర్యహక్కు లివ్వ్న భావము అంతయుతమగ్రహ యుపలసియున్నది కొంతమంది పురుషులు ఖండించినారట ఎంతఆశ్చర్యము ఈ పెద్దమనుష్యులు ఏపద్ధతిగా మూలాస్త్రో జన్మించిన బాగుండెడిది. స్త్రీలకు స్వాతంత్ర్యవారసత్వపుహక్కు లిచ్చిన విచ్చలవిడిగా ప్రవర్తించెదరని కొంతమంది పమ్మకము కలదకోపపురుషులలో యింద్రియనిగ్రహము న్న స్త్రీలయందుతప్పేముండును?

స్త్రీలుకూడా కొంత ఆలోచించవలసియున్నది. ఏలనన వారసత్వపుహక్కులు కావలయునన్న విడాకులచట్టము రద్దుకావలయును. విడాకులచట్టము కావలయునన్న వారసత్వపుహక్కులరద్దు కావలయును. లేదా ఈరెండు కావలయునన్న మతసంఘశాసనములకొద్దులు కావలయును—అనగా ఏమతము వారలమైనమంతే ఏసంఘపువారు అంగంధుమందే మత, సంఘశాసనములు కూడా స్త్రీ లేకోరవలసియున్నది కావున ఏటీలో ఏదిఅను ఏమలముగాయున్న అది స్త్రీలుకోరవచ్చును పురుషులుకూడా ఆమోదించవచ్చును. మతమునకనిగనివ స్త్రీలకోరుస్వాతంత్ర్య మెట్టిపూచుండవలెన గా …గలక అనుకూలమైన స్వాతంత్ర్యమేగాని ప్రతికూల స్వాతంత్ర్యము కాదు

డాక్టరు జి శర్మ

---

## ఆయుర్వేద పరీక్షలు

నిఖిలభారత ఆయుర్వేద మహామండలి వారి "భిషక్" అనుపరీక్ష (తెలుగులో) జరుప్రతినగనుమన హైదరాబాదు నగరమును కేంద్రముగ అంగీకరించినారు. కనుక ఈ నెలాఖరులోగా కోరాముల ఆగారు బెజవాడఅనిగాని "దక్కన్ ఆయుర్వేదకళాశాల …మ హైదరాబాదు" దక్కన్ అనిగాని తెలుపులకు తగవలసిన తో దరఖాస్తుపంపుకొనవలెను

ఇట్లు

డా॥ …


## సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు బొంబాయి

ఈ సంవత్సరము బ్యాంకుయొక్క 1911—1936 సిల్వరుజూబిలీజరుగను 25 సంవత్సరములు అభివృద్ధికరమగు బ్యాంకింగు మధు (నైజాంరాష్ట్రములోని బ్రాంచీలు హైదరాబాదు సికింద్రాబాదు ఔరంగాబాదు జాల్నా సెలూ రాయచూరు నాందేడ్ …

ఇతర బ్రాంచీలు — ఆగ్రా అహమదాబాదు అమృతసర్ కలకత్తా కాన్పూరు కొచ్చిన్ కోయంబత్తూరు ఢిల్లీ డక్కా తుమ్మనపల్లి గోరఖ్‌పూరు హాపూరు హైదరాబాదు (సింధు) జాంగాను కరాచి లాహోరు లక్నో లాయల్‌పూరు మద్రాసు నారాయణగంజ్ పాంద్రానా రంగూన్ షోలాపూరు సుక్కూరు సర్గోదా సూరత్—

యివిగాక దగ్గిరదగ్గిర 50 సబ్ఆఫీసులు పే ఆఫీసులు ఇండియా మొత్తముమీదనున్నవి దక్షిణయిండియా సెంటరులలో 40 ఏజన్సీ ఏర్పాట్లు వున్నవి అన్నివిధములైన బాంకింగుపనులు జరుపబడును

ఇ థామస్
ఏజంటు హైదరాబాదు (దక్కన్)



## హనీఫా

కోటు షేర్వానీల గురించి మేలైన వస్త్రము.

అన్ని పెద్ద దుకాణములలో చిక్కును

ప్రదర్శనశాల మొహియుద్దీన్ బిల్డింగు ఆబిద్ రోడ్

# తెలంగాణా వార్తలు

## రైతులపశువులు తహసీలుకు చేరుచున్నవి

సిరిసిల్ల తాలూకాలో పన్నులవసూలుస్థితి

(విలేఖరి)

సిరిసిల్ల, ౧౩-౪-౧౩౪౬ ఫ.—

సిరిసిల్ల తాలూకా తహసీల్దారగు సయ్యద్ అహమ్మదలీగారు తాలూకాలోని అన్నిచోట్ల లో తిరుగుచు పరిస్థితులను చూచుకొని, బీదలరక్షణార్థము కిస్తుగూడ తగ్గించిరి.

కిస్తువసూలుకై ఎల్లదిక్కులకు ఉమ్మీదువారు నేకేదార్లుపంపబడిరి. రకమువసూలయి ఖజానజేరుచున్నవి. కొన్నిచోట్లరైతు కిస్తుచెల్లించుటకై వసముచేసుకున్న కడియములు, గంటెలు, చివరకుతమ సామానులుచాలచౌకగ అమ్ముచున్నారు. ఇంకనుకూడ గతిలేనివారలనేకులు, పశువులుజప్తుకై తహసీలుకు చేరుచున్నవి.

### కలాలుసంగతి

ఇదివరకే గొండ్లవారలు సైటుకులకు రకము పెంచి సైతులమాటకిలయినారు. వేలముఏర్పాటుసమయమున బహుప్రయత్నముతో గొండ్లవారలను ప్రోత్సహించి దుకాణములుపట్టించిరని అందరు గొండ్లకును తెలిసినసంగతే. కొన్ని దుకాణములు పొందుటొల్లుగాన దగ్గరదుకాణములు లాభముపొందుచున్న చూచిపడావయున్నదుకాణములవారలు మాకుగూడఇట్లే గిరాకిరాగలదనినమ్మి రెండుమాసములు కల్లమ్మినన్నా సాహుకార్లదగ్గర అప్పు తెచ్చి గడచిననెలల సైటుకులుగూడ చెల్లించిరి. ఈసంవత్సరాంతరము వరకులు, గొండ్లు ఇద్దరొక్క మాదిరికాగలరని అనేకజనులయూహ.

### ఉద్యోగులమార్పులు

వృద్ధులగు మౌల్వీ అగాసయ్యదు అహమ్మదలీగారు జగిత్యాలకు పంపబడినారు. పోవునప్పుడు చిన్నపెద్దలందరితో సెలవుతీసుకొనిపోయిరి.

ప్రస్తుతము నిగరాణి-కార్ పేష్కారగు శ్రీయుతరామకోటేశ్వరరావుగారు నగదువసూలుపని నిర్వహించుచున్నారు. ... గారు ... అన్నిసేగాలో పనిచేసినవారు. జమాబందిలోగూడ పనిచేసిరి.

### శ్రీ రాజరాజనరేంద్రాంధ్ర భాషానిలయమున క్రొత్త ఎన్నికలు

(విలేఖరి)

సిరిసిల్ల ౮-౪-౪౬ ఫ.

... కలిసి ... భాషాభిమానులచే సుమారు ౧౩ సంవత్సరముల క్రిందట స్థాపించబడిన ... చేరిన ... ఒకపుస్తకాలయములో ... సర్ దేశాయిగారు ... ప్రజ్ఞతోపనిచేసి కొన్నాళ్ళు చాలవైభవముగా నడిపిరి. తర్వాత క్రమేణ క్షీణించు చున్న గ్రంథాలయమునుబాగుచేయించుటకై సంఘకార్యదర్శియగు శ్రీయుత బి. ... రెడ్డిగారు ... శ్రీ ... భాషాభిమానులు ... ప్రజల ... బాగుచేసి యువకులకు ప్రోత్సాహము కలుగజేసిరి.

౮-౪-౪౬ సాయంత్రము ౫ గంటలకు మొదలుకొని రాత్రి ౯ గంటలవరకు ఎన్నికలు జరిగెను. అందుముఖ్యులే హాజరైరి. ... వయ్యగారు (వకీలు) మొదలగు భాషాభిమానులు వచ్చిరి.

## సహస్రావధానము

[స్వకీయవిలేఖరి]

ఈవూర్లోనూ, వరంగలులోనూ శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచేత సహస్రావధానం చేయించేయత్నాలు జరుగుచున్నవి ఇంకా తేదులు ప్రకటించబడలేదు.

### తెలుగుపత్రికలు

ప్రొఫెసర్ మౌల్వీ అహమదుఅబ్దులజీజుగారికి శ్రీ కుసుమధర్మన్నగారి జయభేరిపత్రిక ౩౦౦ ప్రతులున్న పార్సలువచ్చి ఖాజీపేట స్టేషనులోవున్నది ఆపత్రికలు ఒహూశా వారి మతప్రచారానికి కొంతవరకు సాయమువచ్చునని పీసరి వీరన్నగారు యిచ్చినసలహాపై తెప్పించివుంటారని పౌరులభిప్రాయపడుచున్నారు.

### మహబూబునగరము

[విలేఖరి]

౧౪ ఇస్ఫందార్ శనివారంరాత్రికి మహబూబునగరము సంతనుండివాపసువచ్చునపుడు కోటకదిర గ్రామసమీపమువగుట్టలదగ్గరయిద్దరు మనుష్యులు బండిసమేతము వచ్చుచుండగా, సుమారు ఎనమిదిమందిదొంగలు అడ్డగించి కొట్టి రూపాయలదొంగలించిరి. అందులో కొంత బంగారముండెను. ఇద్దరిమనుష్యులను వకరిపై వకరినివేసి బిగియకట్టి బండిఎద్దులను విడదీసి పోయిరి. మరుసటిరోజు ఎద్దులు స్వగ్రామముదేవరకదిరకు ఇంటికిరాగా అందరు భయపడి పోయి చూడగా వకరిపైనొకరు బిగింపబడివుండిరి వీరి పైగుడ్డలుకూడా చినిగియుండెను. పోలీసువారు విచారణ చేయుచున్నారు.

క్రొత్తనియమావళికూడ నిర్ణయించబడినది.

ఎన్నికలో శ్రీయుతులు వెంకటమువెంకటరావు. సర్ దేశాయి అధ్యక్షులుగను, వెంకటకోనారావు సర్ దేశాయి, వెంకటరావు సర్ దేశాయి, ఉపాధ్యక్షులుగను. శ్రీయుత డా॥ జి-భూపతిగారు కార్యదర్శిగను, మలహరి గుప్తగారు సహాయకార్యదర్శిగను, మగాల వెంకటేశముగారు కోశాధిపతిగను ఎన్నుకొనబడిరి.

శ్రీయుతులు మచిపు మల్లారెడ్డి పుల్లూరినారాయణ. గుడ్ల వెంకటేశం, యం. రామాజీ వెగలం వాసరయ్య, రేపాక రాజయ్య, యస్. భూపతిరెడ్డిగార్లు, కార్యనిర్వాహక సభ్యులుగ నెన్నుకొనబడిరి.

శ్రీయుత బి. ఎల్లారెడ్డిగారు నాల్గురోజులు బహుశ్రద్ధతో ఎన్నికలజరుగుటకు ప్రోత్సాహముకలుగజేయుచు ఎన్నికలు జరిగిన తర్వాత గ్రంథాలయమును గుడిలోనుండి ఒకప్రత్యేక గృహములోనికిమార్చుటలో బహుశ్రద్ధవహించిరి. అల్మారీలను స్వంతముగ తెప్పించి బండిపైపెట్టిరి. పుస్తకములను శ్రద్ధగానిచ్చు అల్మారీలో సంఖ్యక్రమముగా పెట్టిరి. వీరి ... కార్యదర్శి ... గ్రంథాలయములోని ఉపాధ్యాయ ... నిలయమును ఉన్నతస్థితికి తేగలరని చాలాశగలదు.

## ధాన్యముల ధరలు హెచ్చుట

ఔరంగాబాదు, ఇస్ఫందారు ౧౫ -

### చలి

గతవారమునుండి చలిబాధ ఎక్కువగానున్నది. చలి ఎక్కువగానుండునని మొదటనే మండలాధికారి కార్యాలయమునుండి తెల్పుచు, తగుజాగ్రత్తగా నడవవలెనని హెచ్చరించిరి. అందుచే సాధ్యమైనంతవరకు జాగ్రత్తపడిరి. అయినను సహింపశక్యముగానటువంటి చలిప్రారంభించెను ఇక బీదవారల విషయమై వేరుగ వ్రాయనవసరములేదు.

### విష క్రిములు

ఈజిల్లాలోని చాలా గ్రామములయందు కొన్నచేలలో ఒకవిధమైన విషపురుగులుగలవు. ఆపురుగులచే జంతువులు మనుష్యులును చనిపోవుదురని రైతులు అనుచున్నారు.

### ధాన్యముల ధరలు

ధాన్యములధరలు పెరిగిపోయినవి: పంచదార, తేయాకుధరలుకూడా హెచ్చినవి. గంగాపూరు, కంటన్, భూకర్దనా బీజాపూరు, అంబడు, జాల్నా తాలూకాలలోకూడా చలిబాధ వ్యవసాయపునష్టములు, పశువ్యాధి, ఎక్కువగా నున్నట్లు తెలియుచున్నది. మనుష్యులు మలేరియా, న్యుమోనియా మొదలగు వ్యాధులచే బాధపడుచున్నారు.

## రైలు ప్రయాణీకుల కష్టములు

మోమినాబాదు. ఇస్ఫందారు ౧౫:-

బీదరు రైలుప్రయాణీకులకు ఈదిగువ కష్టములుగలవని అజంన్యూస్ వారికి తెల్పిరి.

"హైద్రాబాదునుండి వచ్చినవచ్చురైలు రాత్రి ౧౦ గంటలకు వచ్చేను— దీనిలోవచ్చు ప్రయాణీకులు మోమినాబాదునకు రాత్రి ౧౦. గంటలకువచ్చుటచే సౌకర్యముగనే యున్నది— కాని పర్భనినుండి రాత్రి ౧౦ ౧కు బయలుదేరి పల్లివెళ్లుబండిలో వచ్చుప్రయాణీకులకు చాలాకష్టములు సంభవించుచున్నవి— ఆ సమయమున మోమినాబాదుకువచ్చు బస్సులుండవు—రాత్రి సమయము స్టేషనులో నేదతీరుటకు వీలులేదు— అక్కడ రెండవతరగతివారికై యున్న ఏర్పాటుగలదు_ కాని ఫర్నీచరుగాని, పారిశుధ్యముగాని ఏమాత్రములేదు— నల్లులబాధ అపరిమితముగానుండును— ఒకస్టేషనుండి పర్భనివాండేదు మీగా పట్టిపెట్టుటకు ఏర్పడియున్నది— కాని, దానిలో స్త్రీలకు వసతిగాని, ఇంటసామానుతో ప్రయాణము చేయుటకుగాని వలనుపడదు కాబట్టి పైకారణముల ననుసరించి, రైలువేళ మార్చుటయో, లేక ప్రయాణీకుల ఆదాయసమయము మోమినాబాదు చేర్చుటకు ప్రత్యేకబస్సును నియమించుటయో అత్యవసరమైయున్నది—

## మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

## హరిజనులు తురకలగుట

[విలేఖరి]

ఖమ్మము.

సుమారు యిరువదిరోజులక్రిందట ఖమ్మంలో ముప్పదిక్కైగా హరిజనులు యిస్లాంమతములో కలిసిరి యీప్రయత్నములంతా బహదూరుదుయారజంగుగారి కృషిఫలితము. ఈవిధముగా ఆంధ్రజిల్లాలలోమాత్రమే యిస్లాము మతప్రచారము తీవ్రప్రయత్నములతో జరుగుచున్నది ఇటీవలపదలోనయిననారు తెలంగానా హరిజనులే!

వేలకువేలు మనసోదరులు యితరమతములలో కలియుచుండినవిషయము మనము ఏమాత్రము శ్రద్ధతీసుకొనుటయులేదు యిట్టిసమయములో మననాయకులు హిందూమతాభిమానులు శ్రద్ధవహించకున్న చివరకు మనగతి యేమగునోయేమో

## "భీమేశ్వరక్లబ్బు" వేములవాడ జాగీరు

[కరీంనగరముజిల్లా]

[స్వ. వి.]

వేములకొండ: ౧౭-౪-౧౩౪౬ ఫ.

శ్రీ నిజాంప్రభువారేలుచుండు సంస్థానములో నున్న క్షేత్రములన్నింటిలో దక్షిణకాశి యనబరగు "వేములవాడ" లో నొకక్లబ్బు లేకుండిన కొరత శ్రీయుత శంకర్రావు అమీను గారి (టౌన్ప్లానింగు) సందర్భములో గ్రామప్రభువులు, అధికారులు, పౌరుల ప్రోత్సాహముచే "భీమేశ్వరక్లబ్బు" యనుపేర ౨౫-౩-౪౬ ఫ. తేది రాత్రి గంటలకు గ్రామజమీ ప్రదేశము చావిడిలో దాని స్థాపనోత్సవము కడువైభవముతో జరిపినపుడు తీరినది. దుబ్బాక తాలూకా (జగిత్యాల) డివిజనుగారు అధ్యక్షతవహించిరి. ఇప్పుడీ "భీమేశ్వరక్లబ్బు"న బ్యాడ్ మెంటన్, ఫుట్ బాల్, పింగ్ పాంగ్, బోర్డు, చెస్ మొదలగు క్రీడలు జరుపబడును. పౌరులతోసహ కించిదన్యభావము లేకుండా, అధికారులు, ఉద్యోగులు తమతమ నిష్కపట సేవాకార్యముల వెల్లివిరియ కలసిమెలసి పాల్గొను చుండుటచూడ కడుముదావహముగుచుండును. ఇక్కడీరు భాషాపత్రికలనన్నింటిని తెప్పించుచున్న యెడల ఒక వంక క్రీడలు, ఒకవంక పత్రికాపఠనములు జరుగుచుండును. దీన సంతోషింపనెవరికాదు. కొన్ని ఉర్దూపత్రికలు పాఠకమహాశయులుపంపునట్లు ఏర్పాటు చేసెదమనిరి. శ్రీయుత డాక్టరు రెడ్డిగారు ప్రథమమున తెనుగుభాషలో ప్రచారమొనర్చుచున్న "గోలకొండ" పత్రిక. ఆంధ్రపత్రికలు తెప్పించుట బాగనిరి.


ప్రసిద్ధ లోకామయహర కస్తూరి మాత్రలు

జలుబు, జ్వరము, దగ్గువగైరాలకు చాల ఉపయోగము

సీసాంక రు ౦-౪-౦

శ్రీసీతారాఘవ ఔషధాలయం

మైసూరు

ఏజంట్లు—చగణ్ లాలు నారాయణజీ అత్తరు వ్యాపారులు హైద్రాబాదు దక్కన్

SREE SITHARAGHAVA VAIDYASALA

వీర్యస్తంభనరసాయనము

5 గంటలు వీర్యము ఆపును.

అనేకమూలికలు, విలువగల్గిన భస్మములచేతను తయారుకాబడినది నీళ్ళవలె వీర్యమును ఘట్టిపర్చు మాత్రలలోపోవుట అతిశీఘ్రస్ఖలనముఅసి అసలు స్త్రీసాంగత్యమే లేని నపుంసకులకుకూడ లింగవరములు పుష్టిచేసి లింగము లావు, పొడవు, బలిష్ఠముగలిగి స్త్రీనిజూచినంతమాత్రముననే విశేషము కామోద్రేకము గలిగించి ౪-౫గంటలవరకు, వీర్యస్ఖలనము గాకుండ ఆపుచేసి తృప్తి దీరునట్లు సంభోగసౌఖ్యము గలిగించి, స్త్రీపురుషులకిరువురకు ఆనందముగలిగించి సంతానప్రాప్తినిచ్చును. ౧-అపూటలలోనే గుణము చూపకపోతే మీసొమ్ము వాపసు యిచ్చుటకు గ్యారంటీ. మందు రెండువారములకు ఒకపట్టి రు.౫-౦-౦, వి.పి. ఖర్చు -౦-ఉ-రాశిలుగాని విశేషా ఆర్డర్లుగాని పోయినవ్వు. నిజము పరీక్షించండి

డాక్టర్ లక్ష్మంద్రదర్స మెడికల్ హాల్ ౫౫- బి వలకపేట, హైద్రాబాదు.

రాబోవు గురువారము

## మ. రా. రా. రామచంద్ర నాయకు

ఎం. ఏ, బారిష్టరుగారికే, వోటివ్వవలెను.

## హల్కా (జీం) వోటరకు

# విజ్ఞప్తి

ప్రియ సోదరులారా!

కీ. శే. దేశభక్త ధర్మవీర వామనునాయకు జాగీరుదారుగారి యకాలమరణమువలన పురపాలకసంఘము (బల్దియా) లో ఒకసభ్యునిస్థానము ఖాలీగావున్నవిషయము మీకు తెలిసినదే. పై ఖాళీస్థానమునకు తిరిగియొకప్రతినిధిని ఎన్నుకొనుటయవసరమైనందున ఇట్టియెన్నికను జరుపుటకు ౨౬ యిస్ఫందారు ౧౩౪౬ ఫ. (ధాతనామ సం॥ పుష్య బ ౨ గురువారము) ౨౮ జనవరి ౧౯౩౭ క్రీస్తు శకకి తేది నిర్ణయింపబడినది,

ఇట్టిఖాళీస్థానమునకై హైదరాబాదులోని సుప్రసిద్ధ న్యాయవాదులగు శ్రీయుత రామచంద్రనాయకు ఎం. ఏ. బారిష్టరుగారు అభ్యర్థులుగా నిలచియున్నారు. ఇదిమిక్కిలిసంతోషదాయకము శ్రీయుత రామచంద్రనాయకుగారు, యూరప్పు, అమెరికా మొదలగు పాశ్చాత్య దేశములయొక్క యనుభవమునుగలవారు మరియు చాలాకాలమువరకు పురపాలకసంఘసభ్యులుగా పనిచేసియుండుటచే పురపాలకసంఘపు కార్యానుభవము వారికెంతేని గలదు. శ్రీనాయకుగారి దేశభక్తి వారుచేయుచున్న నిర్భయమైన, నిష్కళంకమైనసేవ మీకందరికి దెలసినవిషయమేకదా! ఇట్టివిద్వాంసులు, మహోదారులు, దేశసేవాపరాయణులు హల్కా (జీం) యొక్క పురపాలకసభ్యత్వమున కెంతేయుతగినవారు కావున మీరు మా అభిప్రాయమును అనగా వోటును శ్రీయుత రామచంద్రనాయకు బారిష్టరుగారికే యిచ్చి మీహల్కాను చెడుగులనుండి కాపాడకో గలరని మేము మిమ్ముల ప్రార్థించుచున్నాము.

ఇదివరకే మీరెవరికైనా వోటునిత్తుమని కాగితముమీద వ్రాసియిచ్చినను బాధలేదు. పైనవివరించిన తేదినాడు అనగా రాబోవుగురువారమునాడు ఉదయం ౯ గంటలనుంచి సాయంత్రము ౪ గంటలలోపల నిజాంషాహిరోడ్డు మీదవుండే గోషామహల్ పాఠశాలలోనికి వచ్చి శ్రీయుత రామచంద్రనాయకుగారికే వోటునివ్వప్రార్థన వారు ( సింహము ) గురుతునుతమదిగా నేర్పరచుకున్నారు ఈ గురుతుగల కాగితముమీద గురుతు ఎదురుగా క్రింది విధముగా + గురుతు పెట్టప్రార్థితులు.

ఇట్లు విన్నవించు విధేయులు,

౧ పన్నాలాలు ... 
౨ రాంధయాళు ఘన్సీరాం
౩. సయ్యదురషీదుజలాలుదు వకీలు హైకోర్టు
౪ శారానందు రాంసుఖ
౫ ఎఖీర అహమదు వకీలు హైకోర్టు
౬. పాకర్దమలు ధివారి
౭ బాల్ప్రసాదు వకీలు హైకోర్టు
౮ శ్రీకిషన్ వకీలు హైకోర్టు
౯. శంకరరావు వకీలు హైకోర్టు
౧౦. సయ్యదుఫజేలుమహమ్మదు వకీలు హైకోర్టు
౧౧. పండితునికిశ్ర రావు వకీలు హైకోర్టు
౧౨. ఇవిశకేశ్వరరావు వకీలు హైకోర్టు
౧౩ శేటు బన్సీలాలు తీలాహూటీ
౧౪. శేటు టాకూరు శీబాయి
౧౫. శేటు కొడాలప్ప లక్ష్మీనర్సయ్య
౧౬. గోవింద కృష్ణాజీ వాయువు
౧౭ వెంకట రంగారెడ్డి వకీలు హైకోర్టు
౧౮ మహమ్మదు అబ్దుల్ కరీంముంతజిం జాగీరాతు
౧౯ హకీం నారాయణస్వామి
౨౦ తారాచందు రామజతన్
౨౧, శేటు దయానందు మహరాజుగంజ్
౨౨ శేటు రఘునాథుదాసు పరశుచందు
౨౩ గోవిందగోపాల్ బోరానికరు
౨౪ సముద్రాల చంద్రయ్య
౨౫ కెప్పిరయ్యసాహుకారుఅక్బరుజా... రు
౨౬. వీరయ్య అక్బరుజాజారు
౨౭ ఉ నర్సయ్య ఆక్బరుజాజారు
౨౮, సయ్యదుహాశిముల్ హాఖువకీలు హైకోర్టు
౨౯ మహమ్మదుమహబూబ్ నాయబుఖజాన హముదా
౩౦ యి హనుమంతరావు వకీలు హైకోర్టు

# స్థానిక వార్తలు

### విద్యాసహాయ ఫర్మాను

ఉపకారవేతనముపై విరమించినషా ఇమాదు అహమదుగారి కుమారుడగు షాముఖ్తారు అహమదుగారు ఎం ఏ పరీక్షలో ఉత్తీర్ణులగువంతవరకు సహాయవేతనము ఇచ్చుచుండవలెనని ఫర్మానుద్వారా ప్రభువుగారిఆజ్ఞాపించిరి

### భృతుల ఫర్మాను

సయ్యదుఇబ్రాహీం అనువారికి నెలకు రు ౫౦ లు, సయ్యదుజాఫర్ అన్నగారికి రు నెలకు ౨౫ లు, సయ్యదుముస్తఫాఅలీ [మర్హూ] గారికి నెలకు ౨౫ లు ఆజన్మాంతము ఇచ్చుచుండుటకు ప్రభువుగారు ఫర్మాయించిరి

## హరిజన విద్యార్థి వసతిగృహము

### విజ్ఞప్తి

హరిజనవిద్యార్థివసతిగృహము, హైదరాబాదురాష్ట్రీయ హరిజనసేవకసంఘము యాజమాన్యమున స్థాపింపబడి, గతరెండు సంవత్సరములనుండి, హరిజనులసేవ జేయుచున్నది ప్రస్తుతమీసంస్థ పదునెనిమిదిసంఖ్యగల బీద హరిజనవిద్యార్థులకు ఉచితముగా భోజనాదిసౌకర్యములనొసగుచు వారి విద్యాభివృద్ధికై కృషిసల్పుచున్నది ౧౯౩౬ సంవత్సరము సెప్టెంబరు మాసాంతమువరకు ఈసంస్థకగు సగము వ్యయము, డెహలీపట్టణము నందలి అఖిలభారత హరిజన కేంద్రసంఘమువారు, గాంధీ మహాత్ముడు ౧౯౩౪ సంవత్సరమునందు హైదరాబాదుపట్టణమున ప్రోగుచేయించిన మొత్తమునుండి భరించుచుండెడివారు కాని యీ మొత్తము దినదినము క్షీణించినందువలన ఆక్టోబరు ౧౯౩౬ ఆరంభమునుండి కేంద్రసంఘమువారు, ఆసహాయము నాపివేసి, సంస్థసంపూర్ణముగా స్థానికసహాయము చేతనే నడుపబడవలయునను నిర్ణయము గావించియున్నారు ఈసంస్థ ఇకముందు బాగుగా నడుపగలందులకు మాసమునకు రు ౬౦లు అగు అవసరమున్నది స్థానిక సహాయము బాగుగాలభించినయెడల, హరిజనులసేవ ప్రశంసనీయముగా చేయుచున్న ఈసంస్థ తనకర్తవ్యమును సమంజసముగా నెరవేర్పజాలదు, సహాయము, రొక్కము రూపమునకాక, వసతిగృహమునకవసరమగు, ధాన్యము బట్టలుమొదలగు సామగ్రిరూపమున నొసంగబడినను, కృతజ్ఞతతో నంగీకరింపబడును తెలుపుదిరములయందు వసతిగృహవిద్యార్థులను హైదరాబాదు వర్తకకేంద్రములగు గంజులు మొదలగుస్థలములకు సహాయమపేక్షించుకొరకై, బంపనిశ్చయించియున్నాము గావున వర్తకప్రముఖులును ఇతరులును, తగినసహాయమొసగి, తమ విశాలహృదయమును ప్రకటించుటయేగాక, హరిజనసేవకసంఘము కృతజ్ఞతాపాత్రులౌదురుగాక యని విజ్ఞాపించుచున్నారు

ఇట్లు విధేయుడు,
రావి నారాయణరెడ్డి
అధ్యక్షుడు, హరిజనసేవకసంఘము,
హైదరాబాదు

## మక్కా మసీదుకై రు ౯౦౦౦ లు

హైదరాబాదులోగల మక్కామసీదును బాగుచేయించుట ప్రారంభింపబడినది దీనికై రు ౯౦౦౦ లు మతశాఖనుండి అనుమతించబడినవి రజతోత్సవమువరకు బాగుచేయుట ముగించుదురనియు తెలియుచున్నది.

## నీటిసౌకర్యములను గూర్చి మొఱ

గౌలిపురము, సుల్తాన్‌షాహి, మున్నూరువాడలలో నీరుచాలినంతదొరకుటలేదను ఘోషకుజవాబిచ్చు ప్రభుత్వప్రకటనలో ఈప్రాంతమందు అవసరమైనసౌకర్యములకై పనిప్రారంభించబడినదని తెలియచేయబడినది కాని ఈసౌకర్యములోవల్ల ఇతరప్రాంతములవారి సౌకర్యములతగ్గవచ్చునని భయముకలదు అంతేయుకాగుండవలెననిన ఉస్మాన్‌సాగరునుండియే గాక హుసేన్ సాగరునుండికూడ నీళ్లుతీసికొనవలెను కాని ఈరెండవదానివిషయములో చేయవలసినఏర్పాట్లను ప్రభుత్వమువారినుండి మంజూరుదొరకద్రవ్యము చేతికవచ్చినసెగాని పని ప్రారంభించ వీలులేకున్నది, తొందరలో కాగలదు

### మోతీమహాలు దుకాణ అభియోగము

హైదరాబాదు ఇస్ఫందారు ౧౫ —

పైఅభియోగములో ప్రభుత్వపక్షమున ఖుఫ్యాపోలీసు సదరుఅమీనుయగు మహమ్మదుఫజల్‌రసూల్ ఖాన్ గారు వాదిగను, మోతీమహలుకుసంబంధించినవారగు నగరుసింగు మొదలగువారు ప్రతివాదులుగను చేర్చి, హైదరాబాదు స్థానిక న్యాయస్థానపు మొదటి న్యాయాధికారియగు మౌల్వీమహమదలీఖాన్ గారిఎదుట౧౩౪౬ ఫసలి ఒహమన్ ౨౬ తేది పోలీసువ్యారా చాలాను నివేదించిరి తీర్పువిచారణకై రెండుపర్యాయములు తేదులునిర్ణయింపబడియుండెను కాని సరిపోలకుండును, వాదియునునగు మహమ్మదుఫజలురసూలుఖాను గారు సెలవుపైవెళ్లుట, ఈఅభియోగములో వాదవాద్యులను ముఖ్యమైయుండుటచేతే మార్పవలసివచ్చెను ఆసలు గొప్పనాయుడేనికొరకుగా నేతనే మార్పబడె, ప్రమాదికారిగారు, ఈవిధముగ వ్రాసి, "ఈతేదివార్పు తరిగిరజబ్ ౧౨ వరి మొదటితేదినిర్ణయించబడినది ఆతేదివరకు వారివిచారము ఈయిం తే. ఆనుభవము కలిగియున్నవారలలో కోర్టుఇచ్చెపెట్టినగాక మ ఒకరినినియమించుటయు అవసరము వాదికొందులు ప్రస్తుతము, నిర్ణయింపబడిన, సంయుక్తపరకోకనియగు దేలావరు ఆశీచేబగారు అభియోగములో స్థూలంగ అనువదముకలిగియున్నవారు గాకపోగా ప్రస్తుతముజ్వరపీడితులైయున్నారు రాబోవుతేదిను డీపసు — విచారణజరుగుచుండను అతెలలలో ఇతర అభియోగములు విచారణకు తెలిపెవు

### గద్వాలలో ప్రసవశాల

గద్వాలమహారాణీగారు గద్వాలలో ప్రసవశాలనొకటి నిర్మింప సంకల్పించియున్నారని తెలియుచున్నది

# నిజాముసాగరు యాత్ర

రైల్వేవారి ప్రకటన ప్రకారము స్పెషలు ట్రెయిను ౭ గంటలకు హైదరాబాదుమీటరు గేజీనుండి బయలుదేరెను. ఇదివరకున్న రీతిగ స్పెషల్ బండిలోపక ప్యాసెంజరు ట్రెయినుకు మాత్రము సెకండుక్లాసు డబ్బా యొకటి, మూడవక్లాసుడబ్బాలురెండు తగిలించబడెను. సికింద్రాబాదు ప్రయాణీకులదీసికొని ౧౦-౧౧ గంటలవరకు అక్కన్నపేటస్టేషను జేరెను ఆక్కన్నపేటస్టేషనులో అందరికి తేనీరు ఏర్పాట్లు జేయబడెను. మొత్తము ౧౫౫ మంది. ౭ బస్సులలో ప్రయాణమై మెదకునకు వరకు ౧౧-౪౫ నిముషములాయెను. మెదకులో వెస్లియను చర్చిమాత్రమె చూపబడెను ఇదివెసులియను మెథడిస్టుమిషను విద్యాకేంద్రముగాపరిగణింపబడుచున్నది. ఈ చర్చి ౧ లక్షలరూప్యముల వ్యయమునకు బలపడికట్టబడినది ఈ చర్చి గవాక్షము రంగు చెక్కడపుపద్దతిగలదైయున్నది. ఇది విఖ్యాతచిత్రకారులగు ఫ్రాంక్సిలిస్ బరీ, గారి నిరుపమాననిపుణతను చాటుచున్నది మెదకునుండి నిజాంసాగరుచేరువరకు ౧-౩౦ గంట లాయెను. "గెస్టుహౌసు" అను ఉద్యానవనములో మధ్యాహ్నభోజనమునకు తగిన సదుపాయములు జేయబడెను. హిందు, మహమ్మదీయులకు వేరువేరుఏర్పాట్లుగావింపబడెను ... తరువాత అందరికి అదియొక చిన్న విందుగా జరుపబడెను. ఇచటిదృశ్యము అమితమనోరంజకముగ నుండెననుటలో యొకింతయు సంశయము లేదు. ౨-౩౦ గంటలకు అచటినుండి "సాగరుదృశ్యము" యను ఉన్నతప్రదేశమునకున్న భవనమునకు వెళ్ళితిమి. అక్కడనిలిచియుండి పరిసరప్రాంతములన్నిటిని మంచి మేయొక సముద్రతీరమునవున్నామో యనునట్లుగ మాయందరకు గలిగెను. ఎటుజూచినను నీళ్ళే, నీళ్ళు. ఆచటనుండి (ప్రధాన నిర్మాణము) [ Hendworks ] జూచుచు పోచారం చెరువువద్దకుజేరితిమి. పోచారములో తేనీరు,పండ్లుఏర్పాటుజేయబడెను. అపిమ్మట "ట్రాలీ" పావలో కూర్చుండిపోచారము చెరువంతయు కలయజూచితిమి. ఈ పోచారము చెరువుదృశ్యము నిజాంసాగరుకు మించినదిగాయుండెను. పోచారమునుండి అక్కన్నపేట బస్సులలో చేరుటకు ౫-౩౦ గంటలయినవి.

అక్కన్నపేటలో, అలసివచ్చిన ప్రయాణీకులందరకు చల్లని పానీయములిచ్చి సత్కరించిరి. —౬౩౦ ప్యాసెంజరు ట్రెయినులో తిరిగి ౯-౩౦ గంటలకు కాచీగూడచేరితిమి. రైల్వేవారు ఆదినుండి ప్రయాణికులలో ఎట్టి యాత్రావారి ఆదరణ జయప్రదముగ జరిపినందులకు (యేమాత్రము సందియము లేకుండెను. దీనికి ముఖ్యముగ శ్రీయుత ... మిస్టర్ ఫాక్స్ గారె కారకులు. వారత్యంత శాంతముతో అందరిసౌఖ్యములను దృష్టియందుంచుకొని అత్యంతజాగరూకతతో ప్రవర్తించిరి. ... మన రాజ్యము ఇతరరాజ్యములతో తీసిపోదనికూ నిజాంసాగరుయాత్ర తెల్ల జూపుచున్నది. రైల్వేవారు యిట్టియాత్రలు ... ప్రదేశములకు కూడ జూపు ఏర్పాట్లు జేయుదురుగాక!

గో.ప.సం.

# జూబిలీ బిళ్ళలు కొనుటకు
## నిష్పందనము వలదు

నిజాం ప్రభుత్వమువారు ... జూబిలోత్సవ ... ప్రభుత్వమువారు ... ఉత్స వమునకు జూబిలీబిళ్ళలను ... ప్రభువులకు ... వారలకు బలవంతముగా ... త్సవ నిర్వాహకసంఘ ...

# పేరు గానసభ— అస్సలు ఉపన్యాససభ

౧౭-౧-౩౭ ఆదివారము సాయంకాలము 3 గంటలనుండి సికింద్రాబాదులోని కొత్తబోయగూడెము పెంపరెడ్డిహాలునందు పైసభ జరిగియుండెను. అట్టిసభకు ౨౫౦ మాలమాదిగ మొహతిరులు పాల్గొనిరి. 3 గంటలనుండి ౪వరకు తేనీరు పలహారవిందు జరిగెను. ౪ నుండి ౫-౩౦వరకు ఉపన్యాసములు జరిగినవి. అందులో బందెలచిత్తారయ్యను అధ్యక్షులుగా నియమించిరి. ఉపన్యాసకులలో ముఖ్యులైనవారు శ్యామసుందరమను బి. ఏ. విద్యార్థి, బి. ఎస్. వెంకట్రావుగార్లు ముఖ్యులు. శ్యామసుందరము తమఉపన్యాసములో ఇట్లు తెలిపిరి. ఆంధ్రపత్రికలో మనజాతి హిందూమతము నువదలి ఇతరమతములను స్వీకరించుట బాగుండునని వ్రాసినదానికి భాగ్యరెడ్డిగారు విరుద్ధముగా హిందూమతము మనజాతికి తల్లిసమానము. తల్లినవదలుట యెంతపాపకార్యమో ఆటులే హిందుమతమునువదలినందున మనముగూడ అట్టికష్టములపొందుటయని వ్రాసినట్లుగాతదనంతరము అంబేద్కరుగారి తత్వమును మరచిరని, ఎంతవరకు హిందూమతమువదలమో అంతవరకు శ్రేయోదాయకముగాజాలదని యొప్పుకొనినారని తెల్పిరి. వీరితదనంతరము వెంకటరావుగారు ఉపన్యసించుచు భాగ్యరెడ్డిగారికి శివశ్రేష్ఠిపదవియెందుకువచ్చినదని దానివివరము హైద్రాబాదునందు ౧౮౪ జాతివారు కలిసి వీరికి పైబిరుదము నొసగిరని తెల్పగా అధ్యక్షులైనవారు ౧౮ పైన సగము ఏమిఅర్థమని అడుగగా దానివివరము తరువాత తెల్పగలనని తమఉపన్యాసములో శివశ్రేష్ఠియనగా అన్ని జాతులలో కలిసిభోజనవ్యవహారములు సలిపినని.తప్పుకొజాలరు తప్పుపట్టినవారిని చేసుగూడ వారికి విరోధిగా ప్రవర్తించెదనని వీరిఉపన్యాసముయొక్క సారాంశము. తరువాత గానసభలో ౭గురుపాటలు తగునైపుణ్యముతో పాడిరి. అంధాసిఅను బాలునికి మొదటి బహుమానము, కప్పునొసగిరి. రెండవబహుమానము సికింద్రాబాదువారికి నొసగిరి. మూడవబహుమానము-పుస్తకము ఒక అంధునికి నొసగిరి. అంధుడైనబాలుడు హార్మోనియము వాయించుచు పాటలుపాడినందున దీనిపైన వెంకట్రావుగారు సంతృప్తిపడక రామకృష్ణునిపాటలు నాకు తృప్తికరముగాజారవు యన్నారివ నాజాతికి నవీనపద్ధతిపైన కవిత్వముతో అల్లి పాడినవారికి ౨౫ రూపాయలు బహుమతినొసగెదనని భాగ్యరెడ్డిగారు. పాటలవలన లాభములేదు. చేతిపనులు, కర్తిసాములు, ప్రదర్శనములుచేయుట మనజాతిలో లాభములు కల్గగలదనిరి. వెంటనే వెంకట్రావుగారు ఈవిషయములపైన యెవ్వరైనకృషిసల్పి రాబోవు సిల్వర్ జూబిలీనందుగాని ఉగాది ఉత్సవమునందుగాని ప్రదర్శించినదానికి ౨౫ రూపాయలువంతున ౭౫ రూపాయలవరకు నొసగుదునని వాగ్దానము చేసిరి తదనంతరము సభ ముగించబడినది.

—హిందు


కృష్ణునిగురించి మా కిప్పుడు దిగులుగా నుండదు

ఆ పెద్దపిల్లవాడు తిరిగి చివర బడుట చూచితిరా

వారు కృష్ణునిగురించి మాట్లాడుచున్నారు.

ఆతడిమధ్య చాలా చికాకుగానున్నాడు. మనము బలవనిని డాక్టరుయొద్దకు తీసికొనిపోవలెనని నా అభిప్రాయము

బిడ్డలు ఎదుగుచున్నప్పుడు బలమంతయు ఖర్చయిపోవును. ఇంకేమియు మిగులదు. కృష్ణుడు శిథిలతవలన బాధపడుచున్నాడు. కనుక హార్లిక్సు వాడుడు.

కృష్ణా ఇదిగో నీ హార్లిక్సు

"బలే! కృష్ణ ఎట్లు వచ్చెనో ..."

బలే!

హార్లిక్సు ఎక్కువ శక్తినిచ్చును.

పెరుగుచున్న పిల్లలు ఎల్లప్పుడూ తమశక్తిని వారిఆటలలోనేగాక పెరుగుటలో ఖర్చుపెట్టుచుయుందురు ఈశక్తినిలిరిగి వేగముగా సమకూర్పబడకపోయిన వారు నరముల బలహీనతకు లోనైపోవుదురు.

హార్లిక్సు ప్రాతఃఉదయమును, రాత్రి పరుండబోవునప్పుడు యిచ్చినయెడల, వారి శక్తిని నభివృద్ధిచేయును. పిల్లలకు దానిరుచి చాల సంతృప్తికరముగానుండి శక్తిని ఉత్సాహమును నభివృద్ధి చేయును.

... హార్లిక్సు ... 22 ... 74 ...

హార్లిక్సు బలము ... సంపాదించుడు.

## మ. ఘ. వ. ప్రభువుగారి రజతోత్సవ కార్యక్రమము

నిజాం ప్రభుత్వ ప్రకటన శాఖనుండి ఈ క్రింది కార్యక్రమము ప్రకటింపబడినది

౧౬వ ఫిబ్రవరి నాడు ప్రారంభమై ౨౬వ తేదీ వరకు జరుగునట్టి మ. ఘ. వ. నిజాంగారి రజతోత్సవము యొక్క సంపూర్ణ కార్యక్రమము ఈ క్రింద తెలుపబడుచున్నది.

౧౩ ఫిబ్రవరి ౧౯౩౭ శనివారము నాడు మ. ఘ. వ. ప్రభువుగారు బాగే అమ్మా మసీదులో ప్రార్థన చేసి ఉదయము ౯ గం. లకు ఫతే మైదానములో ప్రవేశించి, బాగే అమ్మాలో క్రొత్తగా కట్టబడిన "జూబిలీహాలు" లో తమ ప్రజలపక్షమున ఒసగబడు వినతిపత్రమును స్వీకరించెదరు. దానిని బాపూఘాట కమిటీ అధ్యక్షులగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదరుగారు చదివి సభవారితో సమర్పించెదరు. మ. ఘ. వ. ప్రభువుగారు సమాధానమొసంగి సభవారిని గౌరవించెదరు. ఈ కార్యక్రమము సంగీత కాలక్షేపమైన తర్వాత అర్ధరాత్రి ౧౨ గంటలకు ముగియును

**ఆదివారము ౧౪ ఫిబ్రవరి ౧౯౩౭**

ప్రిన్స్ హైనెస్ బెరారు ప్రిన్సు అగు మేజర్ జనరల్ అజంజా బహదర్ గారు ఖానా యిచ్చెదరు. బెల్లావిస్టాలో సాయంకాలము ౫ గంటలకు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారికి వినతిపత్రమును సమర్పించగలరు. మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు సమాధానమిచ్చెదరు. బెల్లావిస్టాలో విందును దీపాలంకరణముండును. అర్ధరాత్రి ౧౨ గం. లకు అంతయు ముగియును

**సోమవారము ౧౫ ఫిబ్రవరి ౧౯౩౭**

హైనెస్ బెరారు రాణిగారును ప్రిన్సెస్ నిలోఫరుగారును శ్రీ ... సాయంకాలము ౪ గం. ౪౫ ని. లకు "గార్డెన్ పార్టీ" [షామియానా] ఇచ్చెదరు. రాత్రి ౯ గం. లు మొదలుకొని అర్ధరాత్రి ౧౨ గం. వరకు నాట్యము జరుగును. మరియు బాగే అమ్మాలోని ... జూబిలీహాలు దీపములతో అలంకరింపబడును.

**మంగళవారము ౧౬ ఫిబ్రవరి ౧౯౩౭**

ఫతే మైదానములో సాయంకాలము ౪ గం. లకు సైనికుల పోటీలుండును. సాయంకాలము నగరాభివృద్ధి సంఘము (సిటీ ఇంప్రూవ్‌మెంటు) ... అజంజా గారు మ. ఘ. వ. ప్రభువుగారికి వినతిపత్రమును సమర్పించెదరు. మ. ఘ. వ. ప్రభువుగారు తగు సమాధానమిచ్చెదరు. తర్వాత రాత్రి ... అందరును రాత్రి ౧౧ గం. లకు లేచిపోయెదరు. (ప్రిన్సు) గారి ... హిల్ ఫోర్టు దీపాలంకరణము చేసెదరు.

**బుధవారము ౧౭ ఫిబ్రవరి ౧౯౩౭**

జాగీరుదారులు పాయిగా వారలు సిద్దర్ ... సంఘము నగరాభివృద్ధి సంఘము మేసానిక్ లాడ్జి జమీందారుల సంఘము కాయస్థ సంఘము పార్సీ సంఘము భారతాంగ్లేయ క్రైస్తవులు సిక్కులు కేంద్ర సహకార సంఘము హకీములు ముల్లాలు దేవాలయముల మహంతులు వాణిజ్య సంఘము [Chamber of commerce] విశ్వబ్రాహ్మణులు రోమన్ క్యాథలిక్కు పీఠాధిపతులు సాయంకాలము ౪ గం. లకు జూబిలీహాలులో మ. ఘ. వ. ప్రభువుగారికి వినతిపత్రములను సమర్పించెదరు. మ. ఘ. వ. ప్రభువుగారు వాటికన్నిటికిని తగిన సమాధానము నిచ్చెదరు

**గురువారము ౧౮ ఫిబ్రవరి ౧౯౩౭**

బాగే అమ్మాలో సాయంకాలము ౪ గం. లకు వనభోజనము జరుగును. జూబిలీహాలుకు దీపాలంకారము కూడ చేయబడును

**శుక్రవారము ౧౯ ఫిబ్రవరి ౧౯౩౭**

మ. ఘ. వ. ప్రభువుగారు శుక్రవారపు ప్రార్థనను మక్కామసీదులో చేసెదరు

**శనివారము ౨౦ ఫిబ్రవరి ౧౯౩౭**

సికిందరాబాదు పౌరులు మ. ఘ. వ. నిజాంగారి గౌరవార్థమై సాయంకాలము ౫ గం. లకు ఆట్ హోం ఒకటి ఏర్పాటుచేసెదరు. ప్రభువుగారు వారలు సమర్పించు వినతిపత్రములను స్వీకరించెదరు

**ఆదివారము ౨౧ ఫిబ్రవరి ౧౯౩౭**

ఈరోజు మౌలాలీ యాత్రరోజు కావున ఈనాడు కార్యక్రమమేమియు ఏర్పాటుచేయబడలేదు

**సోమవారము ౨౨ ఫిబ్రవరి ౧౯౩౭**

రాత్రి ౧౦ గం. లకు దర్బారు జరుగును. అప్పుడు 'నజ్రు' సమర్పింపబడును. ... అర్ధరాత్రి ౧౨ గం. ల వేళ నగరము ప్రభుత్వ భవనములు మసీదులు విద్యుద్దీపములతో అలంకరింపబడును

**మంగళవారము ౨౩ ఫిబ్రవరి ౧౯౩౭**

రెసిడెన్సీలో రాత్రివిందు జరుగును

**బుధవారము ౨౪ ఫిబ్రవరి ౧౯౩౭**

మ. ఘ. వ. ప్రభువుగారి పక్షమున మేజర్ జనరల్ ... బెరారు ప్రిన్సుగారును ప్రిన్సు అజంజా బహదరుగారును ఉదయము ౯ గంటలవేళ మలక్‌పేట రేసుకోర్సు మైదానములో బాలభటుల విన్యాసములను పరీక్షింతురు

**గురువారము ౨౫ ఫిబ్రవరి ౧౯౩౭**

ఫతే మైదానములో నగరరక్షకశాఖవారును జిల్లారక్షకశాఖవారును ఏర్పరచు పోటీలు సాయంకాలము ౩ గం. లకు జరుగును.

**శుక్రవారము ౨౬ ఫిబ్రవరి ౧౯౩౭**

మ. ఘ. వ. ప్రభువుగారు బాగే అమ్మాలోని మసీదులో ప్రార్థనచేసెదరు. ఉలేమాలును, మషాయిఖులును, ముజాహిదులును మధ్యాహ్నము ౧ గం. కు జూబిలీహాలు వద్ద సన్మానములను పొంది మ. ఘ. వ. ప్రభువుగారికి గౌరవముతో ఆశీర్వచనములను చెప్పెదరు. సాయంకాలము ౩ గం. లకు అందరును లేచిపోయెదరు. అంతట ప్రభువుగారు వివిధశాఖల అభివృద్ధిని చూపు ప్రదర్శనమును ప్రారంభింతురు. తర్వాత ౫ గం. లకు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్ గారిని చూచుటకు నగరములో వారి సౌధమునకు పోయెదరు

## హైద్రాబాదులో ప్లేగుగల వీధులు

గత సంచికలో ప్రకటించబడిన ౩౫ నగర భాగములుగాక మరి నాలుగు క్రొత్తగా ప్లేగుగల వీధులుగా జమకట్టబడినవి అవియివి

(౩౬) చంకేవాడి (౩౭) సుల్తాన్‌షాహి (౩౮) జుమ్మేరాత్ (౩౯) వేదూర యాకత్పుర

### ప్లేగు

ఆయా తేదీల అగ్రగాములగు ప్లేగు తగిలినవారలు ... వారము ... సంఖ్యలిట్లున్నవి ౧౬-౪-౪౬ న ప్లేగు తగిలినవారు ౪ గురు చచ్చినవారు ౧ గురు ౧౭-౪-౪౬ న తగిలినవారు ... గురు ... మరణించినవారు ... గురు

మొత్తము తగిలినవారు ౨౩ మరణములు ౧౧

[ప్లేగుశాఖ నుండి]

## మాలుశాఖ గుమాస్తాల పరీక్షలు

౧౩౪౬ ఫ లో జరుగవలసిన మాలుశాఖ గుమాస్తాల పరీక్షలు ౨౭ ఖుర్దాదు ౧౩౪౬ ఫ నాడు ఇదివరకే ముకర్రర్ చేయబడిన విధంగా జరుగును

## విద్యుచ్ఛాఖను గూర్చి అవిచారిత విమర్శలు

నిజాం ప్రభుత్వ ప్రకటన శాఖవారు జారీచేసిన ఒక ప్రెస్‌నోటులో విద్యుచ్ఛాఖపై ఇటీవల కొన్ని అవిచారిత విమర్శలు పత్రికలలో ప్రకటించబడినవనియు వాటికి సమాధానమీయబడినది. అవిమర్శలు ప్రభుత్వమువారికి ఎంత పెట్టుబడికిని లాభము పొందవలెననియే గాని ప్రజాక్షేమాదరము లేదని ఆక్షేపించియుండెను. దీనికి సమాధానముగా 'ఒక మోస్తరు లాభమును మాత్రమే తీసికొని తక్కినదంతయు ప్రజాసౌకర్యమున కిచ్చుటకు సాధ్యమైనంతవరకు వినియోగించుటయే ఎల్లప్పుడును ప్రభుత్వమువారి విధానమైయున్నది. పోయిన నాలుగైదేండ్లలో విద్యుచ్ఛక్తి ఉపయోగించుకొనుటవల్ల కలుగుచిల్లర అవసరముల రేట్లును చాలవరకు తగ్గించబడినవి' అని ఏవిధముగ తగ్గినో ఒక లిస్టులో తెల్పి వారు ఆపట్టికి తుదను "దీనివలన ప్రజాక్షేమమునెట్లు ప్రభుత్వమువారు మనసులో సంతతము మెలగుచున్నదో గ్రహించవచ్చును" అను వాక్యముతో ప్రెస్‌నోటు ముగిసినది. ౧-౧-౧౩౪౧ ఫ నాడు దీపముల రేటు యూనిటు ౧కి ౭ అణాలనుండి ౬½ అణాలకు తగ్గించబడెను. ఇది ౧-౧-౧౩౪౩ ఫ నాడు ౬ అణాలకు తగ్గించబడుటయేగాక ఎంత తక్కువ విద్యుచ్ఛక్తి వాడుకొన్నను కనీసము చెల్లించవలసియుండు ఛార్జి రూ ౫ ల నుండి రూ ౪ లకు తగ్గించబడెను. ౧-౭-౧౩౪౩ ఫ నాడు యూనిటు ౧కి ౬ అణాలవంతున అగు దీపాల ఛార్జి బిల్లు ఇచ్చిన ౧౦ దినములలోగా చెల్లించువారికి నూటికి ౧౦ వంతున క్రోసివేయునట్లు సౌకర్యమేర్పరచబడుటయేగాక యంత్రములకు గాను శక్తిఛార్జి ౧౪ అణాలు మరియు నూటికి ... లెక్కనుండి ౧౩ అణాలకు తగ్గించబడెను. ౧-౫-౧౩౪౪ ఫ నాడు రేటు ... ౧౦వ వంతునుండి నూటికి 10½ కు తగ్గించబడుటయేగాక కనీస ఛార్జి రూ ౪ ల నుండి రూ ౩½ లు చేయబడెను. ఇట్లింకెన్నియో చెప్పవచ్చును


## ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ (లిమిటెడ్)

మచిలీపట్టణము

**మాపట్టాదారులకు యింకను హెచ్చు సౌకర్యములు**

(1) పట్టాదారులకు డైరెక్టర్ల స్థానములు రెండు ప్రత్యేకింపబడినవి.

(2) మూడువేల రూపాయిలకు పట్టాలను పొందిన వారందరు ఓటు చేయనర్హులు.

( ఇదివరలో రు 5000 లకు లాభములతోకూడిన పనులను పొందినవారు మాత్రమే ఓటు చేయనర్హులు ఇప్పుడట్టి వివక్షతలేకుండా రు 3000 లకు పైపట్టి క్రింద భీమా చేసినప్పటికి ఓటు చేయవచ్చును )


(3) పట్టాదారులు స్వయముగా హాజరుకానక్కరలేకుండా ప్రాక్సీద్వారా ఓటు చేయవచ్చును

స్వకీయాభివృద్ధిగాంచుచున్న యీ ప్రథమాంధ్ర భీమాసంస్థయందే ఎల్లరును భీమాచేయ ప్రార్థితులు

అన్ని చోట్లను మంచి కమిషనుపై పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

యర్రమిల్లి మంగయ్య బి. ఎ, బి. యల్

కార్యద




# గోలకొండపత్రిక

ధాతృ నామ సం॥ పుష్య శు॥ ౧౪

సోమవారము


## హిందూస్థానమందు విద్యాహీనత

డాక్టర్ లాబాచ్ అనువారు ఇటీవల శాంతినికేతనములో నొకపత్రికా ప్రతినిధితో హిందూదేశమందలి యవిద్యకు కారణములు ఆరు అని సెలవిచ్చినారు

(౧) కులభేదములు
(౨) చిక్కైన వర్ణమాల (ఓనమాలు),
(౩) గ్రాంథికములో బోధచేయుట,
(౪) చదువుటకు కావలసినంత గ్రంథ సముదాయములేకుండుట
(౫) నూటికి ౯౨ మందితల్లిదండ్రులకు విద్యరాకుండుట,
(౬) విద్యాబోధయందులోపములు

ఇవి పైడాక్టరుగారు కనిపెట్టిన అవిద్యారోగలక్షణములు పాశ్చాత్యులు మన దేశమును గురించి, దేశీయులనుగురించి, దేశసమస్యలను గురించి ఏమి తెలియకున్నను లేక కొంచెము తెలిసినను తటాలున అభిప్రాయ మిచ్చుటలో పేరెన్నికగన్నవారు ఈదేశములో ఆరు వారాలుండి కొందరు, ఆరు దినాలుండి కొందరు, ఆరు మాసాలుండికొందరు మన దేశమును గురించి గొప్ప గొప్ప గ్రంథాలేవ్రాసి ముద్రింతురు మనడాక్టరుగారు ఈ దేశములో ఎన్ని దినములు లేక ఎన్ని మాసములుండి పరిశోధనచేసినారో తెలియదు కాని వారిఅభిప్రాయముతో మేమేకీభవించజాలము స్వాతంత్ర్యము గోలుపోయి [illegible] మొదలనుండి [illegible] లకో, లేక పాదసేవ [illegible] కొత్తగా [illegible] భారతీయుల సర్వరోగములకు భారతీయులనే బాధ్యులనుగా జేయుట చాల సులభము

[illegible] గారు [illegible] చిన కారణాలన్నియు [illegible] కులభేదములు [illegible] వచ్చినవి [illegible] విద్యనేర్చుకొనుటకు [illegible] బంధనలు లేవు,

మన దేశములో ఓనమాలుచాలకష్టమైనవట! ఇదివరకే [illegible] ఈ దేశ[illegible] వర్ణమాల యెంతసమగ్రము [illegible] లాటిన్ వర్ణమాలఅంత అసమగ్రము లాటినువర్ణమాలనే యూరోప,అమెరికా ఖండవాసులు వాడుకొనుచున్నారు ఆవర్ణమాలలో ౨౬ అక్షరములే కలవు అవియు మూడు నాలుగుతరహాలవి పెద్దక్షరములు,చిన్నక్షరములు, వ్రాత అక్షరములు, అచ్చు అక్షరము లుఇట్లువెన్నెన్ని రూపవిధాలు ఇట్లుండియు ఈవర్ణములు ఉచ్చారణాసౌకర్యములేనివి పాశ్చాత్యభాషలలో కూసేదికటి,వ్రాసేదియొకటి మన దేశములో వ్రాతకూతలకుఒకటేఅక్షరము కావున ఈడాక్టరుగారు మొదలు తమభాషను సంస్కరించుకొని తర్వాత యితరభాషలను గురించిమాటాడుదురుగాక

ఈ దేశములో చదువుటకు తగిన వాఙ్మయములేదట అదియుడాక్టరుగారు విచారించక చెప్పినమాట నూటికి౯౨ మంది తల్లిదండ్రులు చదువురానివారైనందున అవిద్య వ్యాపించినదట ఆ ౯౨ మందినే చదివించమని మేము కోరునది రష్యావంటి దేశములో ౧౯ ఏండ్లక్రిందట నూటి ౧౩ మందే చదువు వచ్చినవారుండిరి ఇప్పుడునూటికి౯౬ నుండి చదివినవారున్నారు దీనికికారణమేమి? ఒకటేకారణము ప్రభుత్వము యొక్క శ్రద్ధ బొంబాయి క్రానికలు పత్రిక సెలవిచ్చినటుల,మన దేశమందలి యవిద్యకు ప్రభుత్వము యొక్క సానుభూతిలేకుండుటయే ముఖ్యకారణము. ఏప్రభుత్వమైనను సరియేనిజమైన, శుద్ధమైనహృదయముతో తనప్రజలను తన పిల్లలవలెభావించి చదువుచెప్పించుటకు గడంగుచో ఆదేశములో అవిద్యత్వరలోరూపు మాసిపోవును ఈపడవ ముఖ్యకారణమునుగూర్చి ఇట్టిలోందర పాటుడాక్టర్లందరు ఇతర దేశములపద్ధతులతోపోల్చిచూచి యీ దేశమందలిబ్రిటిషిండియాలోనే కాకస్వదేశ సంస్థానములందునుపరిశోధనలు చేయుదురుగాక

—

## వేమన గ్రంథాలయ వార్షికోత్సవము

శ్రీయుత
లాటికొండ అనంతరెడ్డి బి ఎ, బి, ఎల్
గారి అధ్యక్షోపన్యాసము

హైదరాబాదు

ఈప్రపంచమున ప్రతిమనుజుడుకోరునది సుఖము ఆటిసుఖము లభింపవలయునన్న సకల పురుషార్థసాధకంబగు విద్య యావశ్యకము "జ్ఞానమాత్ర ఫలావిద్యా" అనురీతిగా విద్యచే యుక్తాయుక్తవివేకజ్ఞానముగలుగును జ్ఞానముండుటచేతనే మనుజుడు యితర జంతువులకన్న అధికుడు ఆటిజ్ఞానసాధనమునకు కళాశాల శాలలు పాఠశాలలే గ్రంథాలయములుగూడ అవశ్యకములు కావున జాతీయవికాసమునకు గ్రంథాలయోద్యమము ప్రథమసోపానమని చెప్పుటకు సందియములేదు

యీయుద్యమము పాశ్చాత్య దేశములందు అనంతముఖముల వ్యాపించుచున్నది

స్త్రీలకు పురుషులకు-శిశువులకు వృద్ధులకు రోగులకు ఖైదీలకు [illegible] కంతటికి అన్నివిధములగ పుస్తకభాండాగారములు ఉపయోగపడునట్లు చేయబడుచున్నవి రష్యా ప్రభుత్వమువారు యిరువదిసంవత్సరములలో తమరాజ్యమున విద్యావంతులసంఖ్య నూటికి ముప్పదినుండి తొంబదివరకు పెంపొందించియున్నారు వైశాల్యములో జనసంఖ్యలో మిక్కిలి చిన్నదియైనను బెల్జియమువంటి గ్రంథాలయములపై లక్షలద్రవ్యములు వెచ్చింపబడుచున్నవి అమెరికా దేశమున రైలుబండిలో గ్రంథాలయము టపాల కచ్చేరిలో గ్రంథాలయము-యెక్కడ చూచిన గ్రంథాలయమే గ్రంథములను [illegible] వాటిని క్రమముగా యేర్పరచిపెట్టుట పాఠకులను ఆకర్షించునట్లు సౌకర్యములు కలుగజేయుట యిదిఅంతయు ఒక ప్రత్యేక Science-శాస్త్రమై పోయినది రష్యాదేశములో గ్రంథాలయశాస్త్రము సాధించుటకు యితరపరీక్షలగల రెండుమూడేండ్ల శిక్షణగొనవలెను

ఒకప్పుడు సర్వప్రపంచమునకు జ్ఞానభిక్షమిడిన భరతఖండము నేడు అధునిక శాస్త్రసముపార్జనమునందుసహితము పరదేశముల తలవాకిటనిలచి నివేదిక్కని ప్రార్థించుచుండుట శోచనీయము కాదా? వైద్యశాస్త్ర గ్రంథములుగాని కొన్ని వేదాంతగ్రంథములుగాని [శిల్ప [illegible] ము వచ్చువరకు [illegible] సంగతి [illegible] తెలియదు. [illegible] ప్రాచీన గ్రంథములవిలువ మనకు [illegible] అవి మన దేశమువిడిచి పరదేశములకు [illegible] యూరోపుదేశములయందు ప్రాచీన గ్రంథములను పెద్దలుసంపాదించిన [illegible] ముకన్న ఎక్కువ జాగ్రత్తతో కాపాడుచుందురు

గ్రంథాలయములలో విశేషముగ గ్రంథములు ప్రోగుచేయుటయే గాక అవిబహుజనోపయోగకరముగ నుండవలయును పాఠకులను [illegible] జ్ఞానప్రధానమొనర్చుటకు అచట ఉపన్యాసములు మ్యాజిక్లాంతరు ప్రదర్శనలు మొదలగునవి తరుచుగజరుగుట ఫలదాయకము [illegible]

మనదేశమెక్కువ పల్లెలచే నిండియున్నది కావున గ్రామములయందు గ్రంథాలయముల ఆవశ్యకమెక్కువగనున్నది అవిలేనిచోట్లలో [illegible] సంచార గ్రంథాలయము లుండవలసినవి

ఇట్టిగ్రంథాలయములు [illegible] ముఖ్యము మహోన్నతమహిమగల [illegible] నిజాంగారిప్రభుత్వములో [illegible] మరియు బరోడా మొదలైన సంస్థానములవలె మనకును విద్యాసౌకర్యములను ప్రభుత్వమువారి సహాయము ప్రాప్తించుట అసంభవముకాదు

మన దేశములో విద్యావంతులసంఖ్య [illegible] గ్రంథాలయముల గతి చెప్పనేల!

బరోడా సంస్థానమునందు స్త్రీపురుషులు చేరి విద్యావంతులసంఖ్యనూటికి [౨౧] తిరువాన్కూరునందు [౨౮] కొచ్చిను రాజ్యమునందు[33]గలదు మనరాజ్యమున్ననో నూటికి [౫]కన్న యెక్కువలేదు

ఇట్టిదుస్థితికి అనేకకారణము లుండవచ్చును అయినను యితరరాజ్యములకంటె ప్రతివిద్యార్థిపై తగినద్రవ్యము వ్యయపరచిన మన [illegible] పాశ్చాత్య దేశములలో ప్రతివిద్యార్థిపై [illegible] హిందూస్థానములో [illegible] ప్రతివిద్యార్థిపై [illegible] నిజాం రాష్ట్రములో తెలుగు మాట్లాడువారిసంఖ్య సుమారు డెబ్బది [౭౦]లక్షలుగలదు [illegible] రాజ్యములో ఆంధ్రగ్రంథాలయములు [illegible] సంఖ్యగ నుండవలసినధర్మము

ఈరాజ్యములో ధనికులనేకులున్నారు వారు దేశాభిమానము భాషాభిమానముకలిగియిట్టి యుద్యమములకు కేవలము ప్రభుత్వమువారిపైననే భారముపుంచక తమతమ యథాశక్తి సహాయమొనర్చుట అవశ్యకము

సుమారు రెండులక్షల ఆంధ్రులుగల యీభాగ్యనగరమునందు ఈ రెండుమూడు గ్రంథాలయములుమాత్రమే యుండుట విచారకరము శ్రీవేమనగ్రంథాలయము కూడ అందులో చేరినదే వార్షికనివేదికచూడగా దీనికి స్వంతభవనము లేకుండుటచే ఆటంకములు కలుగుచున్నమాటనిజము కావున యీకొరతతీర్చుటకు భాషాభిమానులందరు చేయూతనిచ్చుట అవసరము

ఆలయముకొరకు స్థలాన్వేషణ ప్రయత్నము సుప్రసిద్ధులగు దేశాభిమానులగు రాజాబహద్దూరు వెంకటరామారెడ్డిగారును [illegible] గారును మాడపాటి హనుమంతరావుగారును [illegible] రాంరావుగారును సలుపుచున్నట్లు తెలియుచున్నది కావున [illegible] వేమనగ్రంథాలయమునకు తప్పక [illegible] కలుగునని నమ్ముచున్నాను

హైదరాబాదు ఆంధ్రమహాసభ [illegible]


# ఎక్సచేకర్ సూటింగులు

ప్రఖ్యాతిగాంచిన గోల్డు స్టాండర్డ్ రకము

కొనునప్పుడు "గొర్రె" మార్కు నామము




ప్రతి రెండు గజముల ముక్కమీద ఈ మార్కు ఉన్నది

ప్రతిచోట దొరకును

ది బెంగుళూరు ఉలెన్, కాటన్ అండ్ సిల్కు మిల్సు కంపెనీ లిమిటెడ్

ది మద్రాసు మిల్సు ట్రేడింగు కంపెనీ

ప్రదర్శనశాల, [illegible]

[illegible]

ఇటలీ, జర్మని, జపానుల ఒడంబడిక

—

రోము జనవరి ౨౦—

రోము నగరమున జర్మని విదేశాంగమంత్రి గోరింగుగారు ఇటలీనియంత మసులోని గారు జరుపుచున్న సంభాషణల ఫలితముగ ఐరోపా ఖండపు సమస్యలవిషయమున ఈరెండుదేశము లువారు అవలంబింపగల విధానము ఏవిధముగ నుండునో ఊహింప వీలగుచున్నది రష్యా దేశముతో అన్ని సంబంధములను పూర్తిగ వద లకొని ఇతరదేశములతో ఐరోపాఖండమున శాంతిని స్థాపించువిషయమై ఆలోచన ములయందు ఈరెండుదేశములు సిద్ధముగనున్నవని చెప్పవచ్చును రష్యాతోకలిసి సంభాషణలు జరుపుటకు ఒడంబడిక గావించుకొనుటకుగాని ఈరెండురాజ్యములవారు ఎంతమాత్రము అంగీకరింపజాలరు

గోరింగుగారు పత్రికాప్రకటనము చేయు చు, స్పెయినుదేశమునందు బోల్షివిజంయొక్క సంస్థాపనమును ఎంతటి కష్టనష్టములకైనను సహించి ప్రతిఘటించుటకు ఇటలీ జర్మనీదేశము లు నిశ్చయించుకొన్నవని ఘంటాపథముగా చాటిరి ఇటలీ జర్మనీదేశములు రెండును ఒకేవిధమైన అభిప్రాయములను ఒకేరకపు అధికార పద్ధతులను, కలిగియున్నవని స్పెయినుదేశము విషయమున జర్మనుప్రభుత్వము అనుసరించుచున్న విధానమునుండి విరమించుకొనుడని జర్మనిని బోధించుచున్నట్లు విదేశములవారలు తెల్పుచున్నవి కొని అవి సర్వాబద్ధములనిరి అబిసీనియా యుద్ధసమయమునందు స్నేహముతో ద్వారా జర్మనీ తనకిచ్చియుండెనని ఇటలీగుర్తించెను

కమ్యూనిస్టు ప్రచారమును అణచివేయుటకై జపాను జర్మనీదేశములు గావించుకొన్న ఒడంబడిక ననుసరించి ఈవిషయమై తగుచర్య తీసికొనుటనుగురించి ఆలోచనజరుపు రెండుదేశములవారుకలసి ఒకస్థాయిసంఘము నేర్పరచిరి

—

బీదలవుద్ధరణకై
రూజ్ వెల్టుగారివాగ్దానము

—

వాషింగుటను జనవరి ౨౦ —

రెండవపర్యాయము అమెరికాఅధ్యక్షులుగ ఎన్నుకొనబడిన ఫ్రాంక్లిన్ రూజ్ వెల్టుగారు నేటిదినము వారల అధికారమునందు ప్రవేశించిరి ఉద్యోగస్వీకరణము సందర్భమున మామూలుగ జరుపబడు ఉత్సవముల కంతటిని వేయబడెను

ఉద్యోగమునుస్వీకరించి రూజువెల్టుగారి క్రిందిప్రకటన గావించిరి —

“పరిశ్రమలయందలి అక్రమములను అణచ్చుటకును అంతమొందించుటకై నేను దృఢసంకల్పముగావించుకొని యున్నాను దేశము నందలి [illegible] సామాన్యజనులు [illegible] పొందుచున్నారు [illegible] సౌభాగ్యము [illegible] సామాన్యుల అభివృద్ధి [illegible]

—

[illegible] ప్రకాశిక [illegible]

[illegible]

కాంగ్రెసుఎన్నికలు—
విద్యార్థులసమ్మె

— —

అమృతసరు జనవరి ౨౧ —

[illegible] శాసనసభకు పోలింగు జరుగుచుండగా ఇద్దరు అభ్యర్థుల తరఫువారు కలహించిరి కొల్సాకళాశాలవిద్యార్థులు కాంగ్రెసుఅభ్యర్థిఅగు సర్దార్ మోహాన్సింగుగారికి తోడ్పడుచుండిరి పోలింగుస్టేషనులను చూచినతర్వాత వీరూరేగుచు ప్రత్యర్థిఅగు సర్దారు సంతోషసింగుగారి ఇంటి ముందుగా వెళ్లుచుండ ప్రత్యర్థితరఫువారు వీరిని చూచి ఆవేశపడుచై పైబడికొట్టిరి ఒకవిద్యార్థికి బలమైనగాయములు తగులగావారిని ఆసుపత్రి చేర్చిరి పోలీసువారువచ్చి రెండుపక్షములనుండి ముగురిని అరెస్టు చేసిరి

కళాశాలవిద్యార్థికి బలమైనగాయములు తగిలినందున తమ అసమ్మతిని వెల్లడించుటకుగాను కొల్సాకళాశాలలోని (అమృతసరు) ౧౦౦౦ మంది విద్యార్థులు సమ్మెకట్టిరి కళాశాలహాస్టలులోని విద్యార్థులు నేటిఉదయము భోజనము చేయలేదనియు వీరిపట్ల సానుభూతివెల్లడించుటకుగాను అమృతసరులోని వేరొకకళాశాల విద్యార్థులుకూడ సమ్మెకట్టినటుల తెలియుచున్నది

—

జర్మనీఫ్రాన్సుల పరస్పరసంబంధములు

—

రాయబారములు

—

బర్లిన్ జనవరి ౨౧ —

౧౫వ తేదీ ఈడెనుగారు పార్లమెంటుసభలో ఉపన్యసించుచు ఐరోపాశాంతికి జర్మనీవారు తోడ్పడగలయువని ఒకవిజ్ఞప్తి గావించియుండిరి ఈనెల ౨౦వ తేదీన రీచ్‌స్టాగ్‌సభలో హెర్ హిట్లరు ఉపన్యాసమున హిట్లరుగారు ఈడెనుగారివిజ్ఞప్తికి ప్రత్యుత్తరమొసగెదరని రూఢిగ తెలియుచున్నది ఫ్రాన్సుజర్మని దేశములవారు రెండుదేశములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకొనుటకై ఉత్తరప్రత్యుత్తరములు సలుపుచున్నారని తెలియుచున్నది ఈ సంభాషణలు జరుపుటకుపూర్వమే కొన్ని నష్టములు పరస్పరము ప్రకటింపబడయునని హిట్లరుగారు ఉద్దేశించుచున్నట్లు తెలియుచున్నది

—

ఎన్నికలప్రచారములో
కాంగ్రెసువారలకు దెబ్బలు

—

పాట్నా జనవరి ౨౦

భాగల్పూరు జిల్లాలో పాపాలబనుహోట ఎన్నికల ప్రచారము చేసిన కాంగ్రెసు వాదులు ఒకసభనుండి తిరిగివచ్చుచుండగా యెవ్వరోచేత లో నిర్దయాత్మకముగా లాఠీలతో కొట్టబడిరని తెలియుచున్నది వారిలో నొకనిస్థితి చాల విషమముగానున్నది నేటిసాయంకాలము ముజఫరుపూరు జిల్లాయందలి పిరు అనుచోట ౫ గురు కాంగ్రెసు శాంతి సైనికులు నిర్దయాత్మకముగా కొట్టబడిరి, వారు స్మారకము తప్పియున్నారు

(యు ప్రె)

—

మూంజీగారి సైనికకళాశాలకు
ఇండ్లూరుమహారాజు విరాళము

—

ఇండూరు జనవరి ౨౧

నాసికలో స్థాపింపనున్న భోస్లే సైనికశాలకు ఇండూరుమహారాజుగారు ౨౫,౦౦౦ [illegible] ఇండూరు ప్రధానమంత్రి [illegible]

—

విడాకులుపొందినవారికి
మతబహిష్కారము

—

లండను జనవరి ౨౧ —

కాంటర్బరిలో జరిగిన మతబోధకుల సభయందు విడాకులుపొందినవారు మరల వివాహమొనర్చుకొనినచో కమ్యూనియన్ సర్వీస్ నందు పాల్గొనకూడదనికతీర్మానముపకిసాధించబడెను (క్రైస్తవప్రార్థన సంప్రదాయములలో కమ్యూనియను సర్వీస్ మిగుల ప్రధానమైనది) తీర్మానముపై సమ్మతులపువ్వుగొనగ ఇరువురు మాత్రమే అనుకూలముగ సమ్మతులనొసగిరి మిగిలినవారందరు ప్రతికూలముగ సమ్మతుల నొసగిరి

—

ఫ్రాన్సుకు ఆర్థికవైషమ్యస్థితి

ఫ్రాన్సు ఆర్థికపరిస్థితులు మిగుల అసంతృప్తికరముగనుండుటచే మరల వ్యాపారమువృద్ధిచెంది సౌఖ్యకరమగు ఆర్థికపరిస్థితులేర్పడు వంతవరకు బ్రిటను హాలండు స్విట్జర్లాండు ప్రభుత్వములు ఫ్రాన్సుప్రభుత్వమువారికి కొంతమొత్తమును అప్పుగ నిచ్చుటకు తీర్మానించుకొనిరని తెలియుచున్నది అప్పుగ ఇవ్వబడు మొత్తమునకు కొంతబంగారము ఫ్రాన్సులోని బనయుండవలయునని బ్రిటిషుప్రభుత్వమువారు కోరుచున్నారుకాని ఇటీవల కొన్నిమాసములనుండి ఫ్రాన్సుబంగారపు నిలవతగ్గిపోవుచుండుటచే ఫ్రాన్సుప్రభుత్వమువారీ నిరతను అంగీకరింపజాలమన్నారు రాయబారములు జరుగుచున్నవి

—

జపాను ఆర్థికపరిస్థితి
వైషమ్యము

—

టోకియో జనవరి ౨౧ —

నేటిదినము జపాను పార్లమెంటుసభలు రెండును సమావేశమయ్యెను ప్రజాసభయందుమాత్రము ఏదోఒక ప్రశ్నకుప్రత్యుత్తరమిచ్చుటకయి ప్రధానమంత్రి లేవగనే ఎవ్వరికందరఅల్లరి చేసి ప్రధానమంత్రిగారిని మాట్లాడకుండునటుల చేసిరి అందుచే ప్రధానమంత్రి ఆగ్రహముతో ఉపన్యాసవేదికను వదలిపోయిరి

జపానులో ఆహారపదార్థముల ధరలువిపరీతముగ పెరిగిపోయినవి అందువల్ల ప్రజలలో ఏర్పడిన అశాంతి ముఖ్యముగ రాజకీయసమస్యగ వ్యాపించుచున్నది పార్లమెంటు ప్రభుత్వమును కాపాడవలయునియు జపానులో ఫాసిస్టు సిద్ధాంతములు వ్యాపింపకూడదనియు రాజకీయములందున్న విదేశాంగ విధానమును నిర్ణయించువిషయమునను సైనికశాఖవారు ఎట్టి జోక్యము కలుగజేసికొనకూడదనియు పార్లమెంటుసభ్యులు కోరుచున్నారు పార్లమెంటుసభలో సెయియుకైపక్షపు నాయకులు హమాడగారు ఈఅభిప్రాయములను స్పష్టముగ ప్రకటించిరి

హమాడగారు సేనను అవమానించిరని యుద్ధశాఖమంత్రి జెనరలు దేరాచిగారు అభిప్రాయము తెలిపిరి

రాజకీయపక్షముల కేర్పడిన భేదాభిప్రాయములను పరిష్కరించుటకు [illegible] మంత్రివర్గము రెండు దినములవరకుపార్లమెంటుసమావేశములను వాయిదా చేయించిరి నకటనగావించిరి

నేటిదినము జపాను [illegible] ఆర్థికసభ్యుడు బాబుగారు నూతనసంవత్సరపు బడ్జెటును ప్రవేశపెట్టిరి ఈసంవత్సరము ౩,౧౨౦ లక్షలయెను లోటు ఏర్పడునని ఈమొత్తమును ఋణము చేయుటద్వారాను పన్నుల పెంపుద్వారా పూర్తి [illegible] జపానువిదేశవ్యాపారమునునిగుల వృద్ధికరముగ నుండెనని ఇటీవలిధరల విదేశవ్యాపారమువృద్ధిచెంది కొన్నిసంవత్సరములలోనే ఆర్థికస్థితిఅంత మెరుగుపడుననియు ఆర్థికమంత్రి అభిప్రాయము తెలిపెను

—

నరేంద్రమండలి స్థాయిసంఘ
సమావేశము

—

న్యూఢిల్లీ జనవరి ౨౦ —

నేడు ఢిల్లీలో నరేంద్రమండలి స్థాయిసంఘసభజరిగెను ఇండియా ప్రభుత్వముయొక్క రాజకీయకార్యదర్శియగు సర్ బి. గ్లాన్సీగారు స్వాగతసభ [illegible] ఫెడరేషనువిషయమైగాని “ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ అక్సెషన్” విషయమైగాని చర్చజరుగలేదు ఈవిషయము లు [illegible] ఉపసంఘములవారు నివేదికల నందజేసినతర్వాత [illegible] ఫెడరేషను విషయమై చర్చించుటకు సంస్థానాధిపతులయొక్కయు సంస్థానమంత్రులయొక్కయు సభయొకటి జరుగునని నమ్మకముగా తెలియుచున్నది ఈసంబంధములో ఆర్థికసంఘము ౨౫ తారీఖునను రాజ్యాంగసంఘము ౨౬ తారీఖునను జరుగును నరేంద్రమండలిసభ జులై ౨౮వ తారీఖున జరుగును

—

ముస్సొలినీకి ఇటలీవదలుటకు సంకోచము

—

రోము జన ౨౧

జర్మనీకిచ్చి రావలెనివిన్నవి గోరింగుగారిద్వారా హిట్లరుగారుపంపిన ఆహ్వానమును గూర్చి ముస్సొలినీగారిప్పుడు ఆలోచించుచున్నారు ఇటలీదేశము నుండి [illegible] ముస్సొలీనీగారు దీక్షపట్టియున్నారు అకపటమును ముస్సొలినీగారు ఆలోచించి మించరనియే నమ్ముచున్నారు

—

ఈజిప్టు బంగారమును కొనుటకు
బ్రిటిష్‌కంపెనీకి ఏజన్సీ

—

కైయరో, జనవరి ౨౧

తమప్రభుత్వపక్షమున లండనుమార్కెటులో ఈజిప్టుదేశమునుండి పంపబడు బంగారమును విక్రయించుటకు బ్రిటిషుకంపెనీ పెనీ పాక్ జాన్సన్ అనుదానికి ఈజిప్టుప్రభుత్వము అధికారమిచ్చినది

[రా అ ప్రె]

—

అభివృద్ధివేగములో

నీతో సమానులగువారు ప్రాణమునొసంగి జయముపొందుటకు ప్రయత్నించినపుడు మీరుకూడ జయము పొందగోరరా? ఎల్లప్పుడును సమయానుకూలముగా లాభము పొందగోరువారే ఎల్లప్పుడు జయముపొందుదురు ఈరోజున అట్టి దేనిమీదభావిస్తేమో గౌరవముగా [illegible] సంపాదించుటకు నొకఅమూల్యావకాశముకలిగియున్నది బ్రిటిషురాజ్యములో స్థిరమైన భీమాకంపెనియగు రాయల్ ఇన్సూరెన్సు కంపెనీవారి యెడల దూరదృష్టితో తమ హృదయపూర్వకముగ యావశ్యకమైన [illegible] ప్రయోగించి తమలాభమును కోరువారి [illegible]

క్రిందపూర్తిగా లేకుండి చిరునామాను పంపుడి

సికింద్రాబాదు కమర్షియల్
అండ్ బ్యాంకింగు కంపెని

పార్క్ లేన్, [illegible] సికింద్రాబాదు

[illegible]

## తిరువాన్కూరులో మహాత్ముని పర్యటన విజయము

గాంధిమహాత్ముడు తిరువాన్కూరులో ౧౦ దినముల కార్యక్రమమును పూర్తిచేసిరి సుమారు ౪౦ దేవాలయములలో ప్రార్థనలు సలిపిరి ౪౦ బహిరంగసభలలో ఉపన్యసించిరి తిరువాన్కూరునుండి నేడు యిలుదేరి మదరాసు మీదుగా వార్ధకేగెదరు

### మహారాజు ప్రకటన ఫలితము

తిరువాన్కూరు మహారాజాగారివిడిన ప్రకటనమూలమున సంస్థాన ప్రభుత్వమువారి యాజమాన్యమున నిర్వహింపబడుచున్న దేవాలయములలో నేగాక వ్యక్తులచే నిర్వహింపబడుచున్న దేవాలయములలోనికిగూడ ధర్మకర్తలు హరిజనులకు ప్రవేశమొసంగుచుండిరి నంబూద్రికులమునకు చెందిన ప్రముఖుడొకడు నెలకొల్పియున్న ౧౭ దేవాలయములలోనికి హరిజన ప్రవేశమొసంగుచు ప్రకటన గావించిరి మహాత్ముడు ప్రార్థనలు సలిపిన దేవాలయము లన్నిటిలోను వీరితోపాటు హరిజనులుగూడ ప్రార్థనచేసిరి కేంద్ర తిరువాన్కూరులోని కుమారనెల్లూరు దేవాలయమున సుప్రసిద్ధ నంబూద్రినాయకుడగు టీ నంబూద్రిపాదుగారు హరిజనబాలుని బాలికను వెంటబెట్టుకొని విగ్రహముదగ్గరనున్న మెట్లవరకు వెళ్లిరి ఇది ప్రాచీన దేవాలయము అట్టిదృశ్యమును చూచుటవలన తమ తిరువాన్కూరు పర్యటనము ఫలించినదని గాంధిమహాత్ముడు చెప్పిరి

పర్యటనమున సంస్థాన ప్రభుత్వ అధికారులు తమకు ఎక్కువ తోడ్పడినందులకు మహాత్ముడు కృతజ్ఞత వెల్లడించిరి అధికారుల సహకారము లేనిచో తమపర్యటనము ఎక్కువ కష్టముగ నుండెడిదని వీరు భావించిరి తిరువాన్కూరు పోలీసువారినిగూడ మహాత్ముడు కొనియాడిరి సమర్థతలో శాంతమునకు క్రమశిక్షకు తిరువాన్కూరు పోలీసువారిని బ్రిటిష్ పోలీసువారితో పోల్చవచ్చునని మహాత్ముడు అభిప్రాయమును వెల్లడించిరి


## కార్యాలయమార్పు ప్రకటన

గ్రేట్ ఈస్టర్న్ లైఫ్ యిన్షూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

యొక్క కార్యాలయము పని యెక్కువఅయినందున మార్పు

చాపెల్ రోడ్డు నుండి అబిద్ రోడ్డు

చక్కని కమర్షియల్ బిల్డింగులోనికి 1 ఫిబ్రవరినుండి మార్చబడును

కంపెనీ తమ పాలసీదార్లనిధిని కాపాడుచు మామూలుస్కీములకన్న అధికమగు సులభమైన క్రొత్తస్కీములు ప్రవేశపెట్టుచున్నది, అవి సర్వజనులకు అందుబాటులోయుండి లాభదాయకములుగా యుండును పూర్తి వివరములకు వ్రాయుడు

కంపెనీ మూలనిధి రెండుకోట్ల ఏబదిలక్షలకు మించినది.

చెల్లించబడిన క్లెయిములు రెండుకోట్లకు మించినది

అన్నిస్థలములయందు మంచి కమీషనుపై ఏజంట్లుకావలయును

దిగ్రేట్ ఈస్టర్న్ లైఫ్ యిన్షూరెన్సుకంపెనీలిమిటెడ్

Saba & Co

వెస్టెండుటాకీస్

౨౭-౧-౩౭ నిసోమవారమునుండి

Mystery Mountain

పహాడి డాకు

౨౧-౧-౩౭ నుండి

రుమాంటిక్ ఆఫ్ఇండియా

లేక

సరాబ్ షేకర్

రూబీ మేయర్స్, సింహాలక్ష్మి, రాధాబాయి, యూసఫ్ బాగ్లా

రీగల్ టాకీస్

నేటిరాత్రి

షేరాకాపంజ

నటీనటులు

సర్దార్ అక్తర్, పేరోజ్ దస్తూరు, కమల

కృష్ణా టాకీసు

నేటిరాత్రి

చార్ దర్వేష

రాయల్ టాకీస్

గో దస్తుందారు

గురువారమునుండి

హామ్లెట్

సహారాబ్ మోడి, చంపా మరియు సాదతలి

సెంట్రల్ టాకీసు

ప్రభాత్ కంపెని

న్యాయమేటర్పునిర్మాణము

అమరజ్యోతి

కళా ప్రపంచమునకు దీపశిఖ [illegible]

## నరేంద్రమండలి స్థాయిసంఘ సమావేశము

క్రొత్తఢిల్లీ; జనవరి ౧౯ —

నరేంద్రమండలి స్థాయిసంఘసమావేశము నేడుముగిసినది. సంస్కరణవిధానమునకు చెందిన వివిధవిషయములను చర్చించిరి నరేంద్రమండలి సమావేశముత్వరలో జరుగును దానికిచెందిన కార్యక్రమమునుగూర్చి ఛాన్సలరు నరేంద్రమండలి కార్యదర్శితో చర్చించెదరు.

## రబ్బరుచక్రములులేని బండ్లవారలసమ్మె

క్రొత్తఢిల్లీ, జనవరి ౧౯.—

రబ్బరుచక్రములులేని బండ్లను నగరమునకొన్నిరోడ్లపై అధికారులు పోనీయనందుకు సమ్మె అవసరమని ఖండించుటకుగాను బండ్లవాండ్ర యూనియన్ నిన్నటిరాత్రి సమావేశమాయెను నేటినుండి సమ్మె ప్రారంభింపవలెనని తీర్మానించెను అధికారులు ఈబండ్లవాండ్ర కష్టములను వెంటనే తొలగించనిపక్షమున టాంగావాండ్లనే గాడిదల యజమానులుగూడ సమ్మెలో చేరవలెనని యుండునని యూనియన్ వారు తీర్మానించిరి సమ్మెకాలమున వర్తకులకు చాలఇబ్బంది కలుగును. బరువైనసామగ్రిని ఈ బండ్లవారు వాకకాగాసుకొని వెళ్లుచుందురు.

## మాల్కొం మాక్డొనాల్డు డివెలరాగార్ల సంభాషణల రహస్యము

లండన్, జనవరి ౧౯ —

క్రిస్తవుల సంవత్సరాదిపండుగల అనంతరము పార్లమెంటు కామన్ససభలో మాల్కొం మాక్డొనాల్డుగారు (డొమినియనుల సెక్రెటరీ) డివెలెరాగారితో ఇటీవలచేసిన సంభాషణలను గూర్చి తెలిపిరి. ఇంగ్లాండు—దక్షిణ ఐర్లెండు ల నర్తకపుటొడంబడిక ౧౯౩౮ సంవత్సరం ప్రారంభకాలమున చేసుకొనబడియుండెను. ఆసమాధానపు చేర్పాట్లును ఈసంవత్సరపు అఖరువరకుగల్లె యుంచుకొనుటకు అంగీకరించబడెనని మాల్కొంగారుచెప్పిరి జనవరి ౧౭వ తారీఖున తాము ఆనధికారరీతిగా డివెలరాగారితో ఎన్నియో విషయములనుగూర్చి మాట్లాడితిమనియు, అధికారరీతిగా సంప్రదింపులు జరుగుచుండుట లేదనియు తమసంభాషణలఫలితముగా యేర్పడిన కొన్ని సంగతులనుగూర్చి మందుగనాలోచింపవలెను మార్గములు మరల వెంటనే సాగునో లేదో తెలుపుటకు వీలులేకున్నదనియు మాల్కొంగారు నుడివిరి ఈఉభయదేశముల శ్రేయస్కరముపైనట్టి విషయమునుగూర్చిగాని సంతృప్తికరముగ పరిష్కరించుకొనుటకు అన్ని అవకాశములను బ్రిటను ఐర్లండు దేశముల ప్రభుత్వములు గవర్నమెంటు వినియోగపరచుకొనుటకు సంసిద్ధమైయున్నవనిగూడ మాల్కొంమాక్డొనాల్డుగారు చెప్పిరి

## అబిసీనియాలో పరలయుద్ధము

రోము, జనవరి ౨౦ —

[illegible]

## వైస్రాయిగారు పొలములనుచూచుట

జనవరి ౧౯ నాడు లిన్లిత్గో వైస్రాయిగారు మాల్కొం పర్యటనముముగించి అంబాలాకు మోటారులోవెళ్లిరి దారిలో ముధ్యలో పొలములనుచూచిరి. పాక్ గ్రామమును సందర్శించిరి. అక్కడ గ్రామస్థులు వైస్రాయికి ఘనముగు స్వాగతమొసంగిరి.

## కాంగ్రెసువారి ఎన్నికలప్రచారమునకు ప్రభుత్వాధికారుల ఆటంకములు

బొంబాయి, జనవరి ౧౯ —

ఆసుపత్రినుండి విడుదలచేయబడిన సర్దార్ వల్లభభాయి పటేలుగారు కాంగ్రెసువారి ఎన్నికలప్రచారమునకు ప్రభుత్వమువా రడ్డువచ్చుచుండుటకు ఆసమ్మతిప్రకటించి, ప్రభుత్వమువారనేకసార్లు గావించియుండిన వాగ్దానములు చెల్లింపబడుగాకయని కోరెను దేశమునందంతట జరుగుచున్న కాంగ్రెసువారి యెన్నికలప్రచారమునకు అయన సంతృప్తి దెలిపెను

## లాహొరుఎన్నికలలో కాంగ్రెసు, హిందుమహాసభల పోటీవిషయఫలితము

హిందూమహాసభలఫిర్యాదు— కాంగ్రెసువారలఅరెస్టు

లాహోరు జనవరి ౧౦ —

లాహోరు అర్బన్ జనరల్ సీటును పోటిచేయుచున్న కాంగ్రెసు హిందూసభ్యుల వివాదమునకు ఫలితముగా నేడు లాహొరులో విపరీతపరివర్తనము సంఘటిల్లెను హిందూఎలెక్టర్లు బోర్డు అభ్యర్థియగు రాయ్‌సాహెబు రామజయగారు పీపల్ కోట్లు రహిం ౧౫౦ సెక్షనుల్లక్రం దఫిర్యాదు చేయగా ౧౦ మంది కాంగ్రెసువారు ఆక్రమప్రవేశమునకై ఆరెస్టుచేయబడిరి

ఈసందర్భమున యివరకు మునిసిపల్ కౌన్సిలరుగానుండిన, సర్దార్ దలావర్ సింగు లాహోరులో లేకపోవుటచే వారిపై కోటీసుజారీ చేయబడినది

రాత్రి రాయ్‌సాహెబ్ రామజయగారి మకొంగమువద్ద చాలమందిగుమిగూడి రాళ్లువేసిరని చెప్పబడుచున్నది పోలీసులువచ్చి జనులనువెడలగొట్టిరి.

అరెస్టుచేయబడినవారు ౧౦౦౦ రూపాయలు ముచ్చిలకొ, ౧౦౦౦ రూపాయల జమానతుపైనను విడుదలచేయబడిరి.

## పాలెస్టైన్ అల్లరులవిచారణ పూర్తియగుట

జెరూసెలం; జనవరి ౧౯:—

యూదులకు, అరబ్బులకు మధ్యజరిగిన అల్లరులవిషయమై పాలెస్టైన్లో విచారణచేసి సాక్ష్యమును పుచ్చుకొనవచ్చిన రాయల్ కమిషను తనపనిని పూర్తిచేసినది. ఆకమిషనుఅధ్యక్షుడగు లార్డుపీల్ గారును, యిరువురుసభ్యులును నేడుదయమున ఈజిప్టునకుపోయిరి. అటనుండి ఇంగ్లాండుకుపోయెదరు. అరబ్బులు ఈ కమిషనుయెడ అసంతృప్తులై యుండిరి.

## మలయాలోని భారతీయులకష్టములు శ్రీనివాసశాస్త్రిగారి విచారణ పూర్తియగుట

సింగపూరు; జనవరి ౧౨:—

మలయాద్వీపమునందలి భారతదేశపు కార్మికుల సమస్యలనుగురించి విచారణసలుప రాయబారులుగ మలయాద్వీపమునకు పంపబడినరైట్ ఆ. వి.యస్. శ్రీనివాసశాస్త్రి, జి.యస్. బాజ్పాయ్ గార్లు తమవిచారణముగించి కొంటినెంటుమునకు భారతదేశమునకు ప్రయాణమైరి. మలయాద్వీపమునుండి బయలుదేరుటకు ముందుదినమున శాస్త్రిగారు బాక్ కార్లు సెక్రెటరీ గారికి... [illegible] ... భారతదేశీయులకు శాస్త్రిగారు ఇచ్చినసమాధానమునకు వారీవిషయమై ఎట్టిప్రస్తావనగావింపలేదు. ప్రభుత్వమునకు నివేదికతయారగునని శాస్త్రిగారు అభిప్రాయము తెలిపిరి.

## బ్రిటన్‌లో మంగలికత్తులపరిశ్రమ అందనావద్ధతి

లండనులో మంగలికత్తులు తయారుచేయుటకు క్రొత్తయంత్రాలయమును స్థాపించుచుండగా నుండు... [illegible] ...మానియు ఆ ఫ్యాక్టరీ ముందు ఉపన్యసించుచు, బ్రిటనులో ఆదాయము ... ఎంతవచ్చు క్షౌరము చేయవలెననవసరముండునో ... ఇంతవేగముగా క్షౌరము చేసికొనుటకు ... అంగుళముల విస్తీర్ణముపై క్షౌరము చేసికొనుచుందురు ... [illegible]

గంటలకొకసారి అధమపక్షము ఒకఅంగుళములో ౧౦౦౦వపాలువరకైనను పెరుగుచుండును— అనగా ప్రతివానికిని అతనిముఖముపై రోజుకు ౨౫౦ అంగుళముల వెంట్రుకలు మొలచునన్నమాట. ఈసంఖ్యను బ్రిటనులో క్షౌరము చేసికొనువారిసంఖ్యయగు ౧౫౦౦౦౦౦౦ తో హెచ్చించినయెడల ఈదేశములోప్రతిరోజును ౫౦౦౦౦ మైళ్లపొడవుపొడవు వృద్ధియగుచుండును. ఇందుకై ఈయంత్రాలయమందు ప్రతిరోజును ౧౦౦౦౦౦౦ బ్లేడులు లేక ౫౦ మైళ్లపొడవు మంగలికత్తులు తయారుచేయబడును. ఈ ౧౦౦౦౦౦౦ బ్లేడులలో సగము ఎగుమతిచేయబడును జపానుపోటీచాలకఠినముగనున్నదని కొందరనుచున్నారు. కాని జపానుపున ఎక్కువగ కొనుదేశములలో నొకటి. మనచేఈదేశములో ప్రతిరోజు అమ్మబడు ౫౦౦౦౦౦ బ్లేడులలో ప్రతిరోజు ఉపయోగము చేయబడు ౧౨౫ ఎకరాల ముఖప్రదేశమందు పెరుగువెంట్రుకలను క్షౌరము చేయగలదు. ఇపుడుసాధించినయంత్రములో నిమిషమునకొకసారి౩౦౦ బ్లేడులుతయారగును ౬౦౦ మంది పనివాండ్లుందురు.

## పండిత మాలవ్యాగారికి సాయుధరక్షక భటుల సంరక్షణ అవసరమగుట

అమృతసరసభలో గందరగోళము

అమృతసరము: జనవరి ౨౦:—

పంజాబు శాసనసభకు కాంగ్రెస్ నేషనలిస్టు పార్టీపక్షముననిలుచున్న కేవలరామ్‌సి.కీనాయొక్క అభ్యర్థిత్వమును సమర్థించుటకై నేడుపండితమదనమోహన మాలవ్యాగారుపన్యసించినప్పుడు జలియన్‌వాలా బాగులోజరిగిన బ్రహ్మాండమైనసభలో పోట్లాటయు, అల్లరి, గందరగోళముజరిగెను. నిర్ణీతకాలమునకుచాలపూర్వమేయనేకవేల్ప్రజలు జలియన్‌వాలాబాగులో సమావేశమైరి. మాలవ్యాపండితుడురాకపూర్వము కాంగ్రెసు పక్షపాతులుచాలమంది కాంగ్రెసుకు అనుకూలమను ... [illegible] ... సభ సజావుగా జరుగుటకు ... మాలవ్యాగారు ...

అమృతసరమునందలి ఎన్నికలవిషయమై ... [illegible] ... కాంగ్రెసువారి ... హిందువులకు ... [illegible]

కేవలరామ్ ... [illegible] ... కాంగ్రెసు ... [illegible]

[illegible]

## బలవర్ధకమునకుసున్నముయొక్క ప్రాముఖ్యత ఇతరసున్నముల గుణములు

౪. ఇతరసున్నములగచ్చు చాలారోజులు నిలవయుండుటచే నిష్ప్రయోజనమైపోవును. కాని బలవర్ధకరాతి సున్నపుగచ్చు ఎన్నాళ్లు నిలువయుండినను గుణము సమానమే.

౫. ఇతరసున్నపుగచ్చుతో నిర్మాణ సమయమున నీరు పోయవలసియుండును. కాని బలవర్ధకరాతి సున్నపు గచ్చు నిర్మాణములో నీరు కొలమిలో పోయనవసరము లేదు...

౬. ఇట్లు లెక్కకు మించిన గుణములు కలిగియున్నను బలవర్ధకరాతి సున్నము ఇతరసున్నము ఎక్కువ ధరలో లభించును

వివరములకు

హైద్రాబాదు మున్సిపల్ వర్క్సు

కోఠీఫ్యాక్టరీ ... హైద్రాబాదు దక్కన్.

# విశాఖమండల నిమ్న జాతీయ ౧౪ వ మహా సభ

విశాఖపట్టణము డిశంబరు ౨౮ —

మహాసభ నేటిదినము ఉత్సాహముగ ప్రారంభమైనది ఉదయము స్వచ్ఛంద సేవకులు పురవీథులందు తిరిగి ప్రార్థనతో సభ ప్రారంభమయ్యెను వివిధ ప్రాంతములనుండి ప్రతినిధులు విచ్చేసిరి శ్రీయుత అయిలపాటి శ్రీరాములుగారు ఆహ్వాన సంఘపక్షమున అధ్యక్షులుగ స్వాగతమొ౦ది

వేముల కూర్మయ్యగారు ప్రారంభోపన్యాసము గావించిరి జెయ్యార్ దాసుగారు అధ్యక్షత వహించి తమయుపన్యాసము గావించిరి

### వేములకూర్మయ్య గారి ప్రారంభోపన్యాసము నుండి

ఈ క్రింది ముఖ్యవిషయములు గలవు—

విద్యలేనివారు రెండుకోట్లుగలపశువు మన సంఘములో ఎక్కువగా యుండుటవల్లనే యింతవరకు అగ్రజాతులవారు మనకు చేయుచున్న అన్యాయములను క్రూరకార్యములను మనము గుర్తింపజాలకున్నాము—

విద్యావిధానములో వృత్తివిద్య ప్రధానస్థానము వహించవలెను— అట్లేదిగానిచో జీవనము కష్టమై నిరుద్యోగసమస్య ప్రబలమగును మనము గవర్నమెంటువారిని హరిజనసేవా సంఘముల ను వృత్తివిద్యలు నేర్పుసంస్థలను స్థాపించవలెనని కోరుచు వత్తిడి చేయవలెను—

మనదేశమున నూటికి డెబ్బదిమంది వ్యవసాయ వృత్తిపైనాధారపడియున్నారు— కాన ముఖ్యముగా భారత దేశములో వ్యవసాయక విద్యను గఱపు సంస్థ (Agricultural Institutes) లను స్థాపించిప్రతియువకునికి వ్యవసాయమును గురించి నేర్పవలయును ప్రతిజిల్లాలో కనీసము ఒకవ్యవసాయిక విద్యాలయము ఉండవలయును

సుమారు నూటికి ౬౦ వ్యవసాయ కూలీలుగా యున్నారు. వారిలో చాలమట్టుకు వ్యవసాయ కూలి చేయువారు మనవారు— వ్యవసాయ కార్మికులు (Agricultural Labourers) రాత్రింబవళ్లు ఎండవానలనక పనిచేసినను తినుటకుతిండియును ఉండుటకు సరియైనయిల్లును త్రాగుటకు మంచినీళ్లు బావియును కట్టుటకువస్త్రమును లేక పండించినదంతయు భూస్వామికిసమర్పించి సగముఆకలితో జీవయాత్ర గడుపుచుండుటలో విచిత్రము కూలికూడ సంవత్సరములో ఆరు నెలలకంటెఎక్కువయుండదు—పనిచేయు దినములలోవచ్చుకూలి అదినములకేసరిపోదు ఇక మిగిలిన ఆరుమాసముల గతియేమిటి? కూలివాడు భూస్వామియొద్దగాని షాహుకారియొద్దగాని ఎక్కువవడ్డీలకు బాకీ పడుచున్నాడు ఇచ్చెదనని బాకీ యుగాని తెమ్మకొనిమిగిలినదాకు నెలలుగడచునప్పటికి రైతులు భూస్వాములు మనకు ధాన్యమిచ్చునప్పుడు ఎచ్చుతక్కువ లతో కొలచుటయు పిసుకొనునప్పుడు హెచ్చుకొలతల తో ఎసుకొనుటయు జరుగుచున్నది తానుతన జన్మలో ఆబాకీ తీర్చలేకపోగా తానును తన కుమారుడును ఆభూస్వామికి బానిసలైపోవుదురు కొన్ని గ్రామములలో మన వాళ్లు నివసించు ఇండ్లు కూడ భూస్వాముల స్థలములలో నున్నందున వారి యిష్టము ప్రకారము చేయవలసి వచ్చుచున్నది మనవారు నీళ్లకై మంచినీళ్ల బావులు లేక గుంటలలో నీళ్లు పాలుపోయుచు చాలా కష్టములు పడుచున్నారు గ్రామములలో మనకు ప్రత్యేకముగా బావులు త్రవ్వించవలెను మనవారు వ్యవసాయపు పనులు మానివేసి పండ్లతోటలు కాయగూరల పెంపకము పాడిపశువుల పోషణము మున్నగు పనులు చేయవలెను ఎక్కువ కూలి యిచ్చి మనచే పనిచేయించుకొను భూస్వాములను ఆదరించి తక్కువ కూలి ఇచ్చువారికి పనిచేయుటకు తిరస్కరించవలెను కార్మికసంఘములు స్థాపించి సమ్మెలు చేయుటయే తప్పక మార్గము కార్మికకరక్షణ కొరకు కూలివారి సమ్మెయే ముఖ్యసాధనము, యుద్ధమువలె

సొంతపొలములలో పనిచేసినవారికే కష్టమునకు తగిన ఫలము లభించును మనవారు పొలములలో పలుకష్టములుపడుచున్నారు దీనికంతకును మూలకారణము జమీందారీ పద్ధతియే నిజముగాపొలముదున్నువానికే [actual cultivator] యుండవలయునుగాని వ్యవసాయము చేయనివారికి పొలముపై హక్కుండరాదు Absentee Landlordism should be abolished] ఈపద్ధతి అమలులోకివచ్చినప్పుడే పొలములు ఎక్కువసారవంతమై ఎక్కువ పంటలను మనము వాటినుండి పండించగలము

మనవారు ఏకారణముల చేతనో గాని కూలికి పోయి యితరవృత్తులను అవలంబించుటలేదు వ్యవసాయకూలి లేనికాలములలోను మరియితరకాలములలోను రాట్నము నడపుట నేయుట పాడిపశువులను కోళ్లను తేనెటీగలను పెంచుట గొర్రెల పెంపకము చేయుట మొదలగువృత్తులను అవలంబించిన ఎంతలాభముండునో మీకు వేరుగా చెప్పనవసరములేదు మనమువయస్సులో నుండి మనకాళ్లు చేతులు బాగున్నప్పుడే మనవృద్ధాప్యములో జీవయాత్రగడుపునిమిత్తము కొంతధనమును ఆర్జించుట శ్రేయోదాయకము

క్రొత్త చట్టములో రాష్ట్రస్వపరిపాలన మంత్రివర్గములో తప్పక ఒక్కరు మనవారుఉండితీరవలయును వారికి కార్యదర్శులుగూడ ఉండుటకు మనమందరము ఏకమై మనవారికి పదవులువచ్చునట్లు చూడవలయును

అధ్యక్షులవారు ఉపన్యసించుచుఎక్కువగా క్రొత్తరాజ్యాంగములో ఆదిఆంధ్రులు ఎక్కువ విజయము పొందునట్లు యత్నించవలెనని ప్రోత్సహించిరి

(ఆంధ్ర)

— —

## బెంగాల్ నాగపూరు రైల్వేసమ్మె

క్రొత్తఢిల్లీ జనవరి ౨౦

గౌరవప్రదమగు సమాధానమునకై బెంగాలు నాగపూరు రైల్వేసమ్మె త్వరలో పరిష్కరింపబడునని సూచనలుగపడుచున్నవి శ్రీ వి వి గిరిగారు నిన్న సాయంకాలము ఢిల్లీకివచ్చి సర్ ఫ్రాంక్ నాయిస్, సర్ మహమ్మదు జఫరుల్లాగార్లతో సంప్రదించిరి

ఢిల్లీనుండి ప్రయాణమై వెళ్ళుటకుముందు శ్రీగిరిగారు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో మాటలాడుసందర్భమున సమాధానమునకు అవకాశమున్నదని చెప్పిరి

కార్మికులకు అనుకూలముగా భారతప్రభుత్వ శ్రామిక కార్మికసభ్యుడగు సర్ ఫ్రాంక్ నాయిస్ గారు అభిప్రాయమును వెల్లడించిరనికలందిరి పత్రికలలో వెలువడిన రిపోర్టులనుబట్టి విచారణసంఘమును నియమించెదరని భావించిరి పైవాన్సు హోం రైల్వేసభ్యులు మున్నగువారు కార్మికసభ్యుని మాటను చెల్లకుండ చేసిరని తెలియుచున్నది.

రైల్వేబోర్డు అభివృద్ధికి వచ్చు సూచనలు ఈ మధ్యనే కన్పించుచున్నవి ఇటీపరిస్థితులలో రాబడినితగ్గించు పనులేమియు చేయకూడదనియు సమాధానమునకై వెంటనే ప్రయత్నింపవలెననియు రైల్వేబోర్డువారు బి యన్ ఆర్ అధికారులకు హెచ్చరిక గావించినట్లు తెలియుచున్నది

### యూనియన్ తోనే సంప్రదింపవలసినదని కోరుట

గొన్ డియాలో జనవరి ౨౦వ తేది సమ్మెవాండ్ల బహిరంగసభలు జరిగెను ఏజంటు వ్రాసిన లేఖను సభలో చదివిరి

2 దినములగడువును పీరులక్ష్యపెట్టుటలేదు సమ్మెను చాలించవలసినదని శ్రీగిరిగారు కోరేటంతవరకు తాము పనులలో చేరమని సమ్మెపనివాండ్లు ఖండితముగా చెప్పిరి యూనియన్ తోనే సంప్రదింపవలెను కాని పనివాండ్లతో కాదని సమ్మెపనివాండ్లు ఏజంటుకు విన్నవించిరి

ఖరగ్పూరులోను ఇట్లే పనివాండ్ల సభలు జరిగెను

యూనియను సమ్మెను చాలించునంతవరకు తాముపనిలో చేరమని సమ్మెపనివాండ్లు తీర్మానించిరి పనివాండ్లకు రావలసిన జీతమును ఇచ్చుటలో ఆలస్యము చేయుచుండిరని సమ్మెపనివాండ్లు ఆక్షేపణలను తెలుపుచున్నారు

— —

## కొచ్చిను తిరువాన్కూరును అనుసరింపవలెను

గాంధిమహాత్ముని యుద్బోధము

వైకమ్, జనవరి ౧౯

గాంధిమహాత్ముడు ప్రత్యేకవాహనములో త్రిచూరుకు సాయంకాలము వచ్చెను అయనను ఘనముగ ఆహ్వానించి వారికి అర్పించిరి సత్యాగ్రహము జరిగిన వైకమ్ సత్యాగ్రహమును గురించి తన యుపన్యాసములో ప్రస్తావించెను హరిజనుల ఆర్థిక సాంఘిక విద్యాభివృద్ధికై తీవ్రప్రయత్నములు జరుగవలెనని యుద్బోధించెను తిరువాన్కూరు కొచ్చిను, మలబారులలో నీరిగవులా విధముగనున్నవనియు దేవాలయప్రవేశవిషయమున కొచ్చిను సంస్థానము తిరువాన్కూరువారిమార్గము ననుసరింపదగునియు చెప్పెను కొచ్చిన్ మహారాజుగారికి తాము యిబ్బందికలిగించదలచలేదని కాని దేవాలయప్రవేశప్రకటనమును తిరువాన్కూరుతో పంపమనెను

౧౯వ తేది ఉదయము మహాత్ముడు కొట్టాయం చేరెను త్రోవలో అయన వైకం, ఎట్టుమనూరు కుమారనల్లూరులను దర్శించెను ఈస్థలములలో దేవాలయములను దర్శించెను అహ్వానపత్రములను స్వీకరించెను

—

## నోటీసు

బందరు అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

Os 1/36 IA 11711/36

కొప్పరి పూర్ణయ్య వాది

యెద్దనపూడి శీతారామరావు వగైరా ప్రతివాదులు

పై నెంబరులో దాఖలుకాబడిన ఫైనల్ డిక్రీపిటీషనుపైన 1 4 ప్రతివాదులు అయిన యద్దనపూడి శీతా రామారావుయీపార్వతమ్మ అనే వరస్వతమ్మలకు కోర్టు నిమిత్తం ది 30 1-37 తేదికి వాయిదా వేయబడెననియు అంకుమీకుగల ఆక్షేపణలు పై తేది 1 గంటలకు పైకోర్టులో స్వయముగా తెలుపుకొననియెడల యకస్వాక్షిగా తీర్మానించి పైగ్రంథము జరుపబడునని తెలియజేయడమైనది

పి వి ఆచార్యులు
వాదికవకు అడ్వొకేటు

కలరా కలరా కలరా

భయములేదు భీతిజెందకుడు

కలరాకు దివ్యౌషధము

విక్టర్ డ్రాప్స్ మిమ్ము కాపాడగలదు

గ్రహణి అతిసారము కలరా రక్తవిరేచనములు కడుపుబ్బరము అజీర్ణము వాంతిభేదులు మొదలగువాటిని తప్పక కుదుర్చును లేదు మాడు మోతాదులు పుచ్చుకొనినచో కలరావలన కలుగు వాంతిభేదులు కట్టుకొనును అనేకులు మా విక్టర్ డ్రాప్స్ను ఉపయోగించి ప్రాణముల కాపాడుకొని యోగ్యతాపత్రములనొసగియున్నారు కలరావ్యాధులకు బాధపడుచుండు జౌషధములలోకెల్ల మావిక్టర్ డ్రాప్స్ ప్రశస్తమైనదని డాక్టరులు పొగడియున్నారు మరియు అన్ని వయసులవారికి నిర్భయముగా వాడవచ్చును.

హోల్ సెల్లింగ్ విక్టర్ అండుకో

పెద్దగడియారము హైదరాబాద్ (దక్కన్)

GATEWAY TO HEALTH

JEEVAMRUTHAM

ఆరోగ్యానికి రాజమార్గము

ఏ పరిస్థితిలోనైనను రాజమార్గమును అనుసరించడము ఉత్తమము అందువల్ల సౌఖ్యము, ఆనందము ఉండగలవు

సుఖాభివృద్ధికి
నరముల బలమునకు
వీర్యవృద్ధికి
కండరములు గట్టిపడుటకు
శాంతికి
జవసత్వమునకు
నవయౌవనమునకు

రాజమార్గము

జీవామృతము

ఆయుర్వేదాశ్రమము

15 గోవిందప్ప నాయక వీధి
జి టి మద్రాసు

## పూనా కుట్టుపని కళాశాల

మహా ఘన నిజాం ప్రభుత్వము వారి సహాయమపేక్షించుట

హైద్రాబాదు, ఇస్ఫందారు ౧౮ —

పూనాలోగల కుట్టుపని కళాశాల ప్రిన్సిపాలుగారినుండి నిజాం ప్రభుత్వపు పారిశ్రామిక, వ్యాపారశాఖ (సనతు ఉర్ఫత్) వారికి ఈవిధముగ లేఖవచ్చినది "నిజాం ప్రభువుగారు హిందుస్థానమందు కొన్ని సంస్థలకు ఏవిధముగ ద్రవ్యరూపకమైన సహాయము చేయుచున్నారో ఆదే విధముగ మా సంస్థకుకూడా ద్రవ్య సహాయమపేక్షించుచున్నాము" ఈవిషయమై పైశాఖ కార్యదర్శిగారు ఆమోదించుచున్నారు.

---

## మైసూరు మసీదులో అల్లరి ఫలితము

ఇటీవల మైసూరు సెంటు పేటలో పెద్ద మసీదులో మహమ్మదీయులు చేసిన అల్లరి సందర్భమున మొత్తము [illegible] మహమ్మదీయులను పోలీసులు అరెస్టు చేసిరి.

---

## బంగారు ఎగుమతి

జనవరి ౧౬వ తేదితో ముగియువారము వరకు బొంబాయినుండి యూరపు మరియు అమెరికాకు వెళ్ళిన బంగారపు విలువ రూ ౫౭ ౭౯ [illegible] బ్రిటిషు ప్రభుత్వము బంగారు నాణెము ప్రాధాన్యము తీసివేసినదాది ఇంతవరకు విదేశములకు రు ౨౫౧౦౧౨౫౫౩౭౦౦ల బంగారము పోయియుండెను.

---

## జంతుహింసా నిరోధక సంఘమునకు హాలిన్సుగారి సూచన

ఔరంగాబాదు ఇస్ఫందారు ౧౫

జిల్లా పోలీసుశాఖ మహాధ్యక్షుడగు మిస్టర్ టి యస్ హాలిన్సుగారు పర్యటన చేయుచు ఆకోల ఒకమాట [illegible] వ తేది ఇక్కడికి విజయము చేసియుండిరి. ఆసందర్భమున నూరుదేశాయి అగు మౌల్వీ గులాంఅహమదుఖాన్ గారి అధ్యక్షతన జంతుహింసా నిరోధక సంఘపక్షమున నొకసమావేశము జరిగియుండెను. సమావేశములో గౌరవన్యాయవాదులు మొదలగు వారు సుమారు ౩౦౦ మంది హాజరైయుండిరి. ఆసమావేశములో పాల్గొనిన మిస్టర్ టి యస్ హాలెన్సుగారు ఉపన్యసించుచు మనము సాధారణముగ పనికిమాలిన పశువులను బెట్టుహింసల చూచుచునే యున్నామనియు చివరకవి రోగములపాలైనను లక్ష్యపెట్టక పనితీసికొనుచుందురనియు అట్లు జరుగకుండ ఈ సంఘము పక్షమున నొకజంతుశాల వైద్యశాల నేర్పరచి రోగగ్రస్తులగు పశువులను వాటియందుంచి, చికిత్సచేసి ఆరోగ్యము పొందినతర్వాత యజమానుల కొప్పగించుచుండవలెననియు ఇట్లు చికిత్సచేయబడు పశువుల పరీక్షార్థము ఒక ఇనస్పెక్టరు నియమింపబడి పల్లెగ్రామములందు తిరుగుచుండవలెననియు వ్రాసిచ్చిరి. హాలిన్సుగారు స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్ మొదలగు రక్షకశాఖల పరిశీలించి బీడుసను వెంచేసిరి.

---

## టర్కీ స్త్రీలకు సైనికవిద్య

టర్కీ విద్యాశాఖమంత్రి ఇటీవల నొక సర్క్యులరు వెలువరచెను. అందు పాఠశాలలలో అభ్యసించు ఇతరవిషయములతో పాటు స్త్రీపురుషులిరువురికి మందుగుండ్లు పేల్చుట కత్తిసాము మొదలగునవి నేర్పించుటకూడా విధిగా నేర్పవలెనని యుండెను. ఇదియును గాక ఎంతకాలము స్త్రీలు ఈ విషయములు కొంతవరకైనా నేర్చుకొనుటకు ఆంతరంగికముగ సర్టిఫికెటులు ఇవ్వబడుననికూడాయున్నది. కొన్ని పాఠశాలలలో ప్రత్యేకమైన [illegible] విద్యార్థినుల ఏర్పాటు చేయవలెనని ఆజ్ఞాపించిరి.

---

## జొన్నలు తిని చచ్చుట

బీడు, ఇస్ఫందారు ౧౮

అష్టితాలూకా గ్రామములో నలుగురు మనుష్యులు అకస్మాత్తుగా మరణించుట జరిగెను. దీనికి కారణము వీరు రబ్బీపైరులోనిదియగు జొన్నకంకులను తినియుండిరి. ఆజొన్నకంకులలో ప్రస్తుతము గలచలి మరియు మంచుచేత విషపురుగులు పుట్టినవనియు అపురుగుల చేత మనుష్యులు మరణించిరనియు తెలియుచున్నది.


---


## సహారా ఎక్స్ట్రా

SAHARA TRADE MARK MADE IN GUARANTEED BLADE


శుభ్రమైన నున్నని క్షౌరముల కొరకు సహారా ఎక్స్ట్రా బ్లేడును వాడుడు ౫ బ్లేడ్లు గల పాకెట్ వెల ౧ అణాలు గనుగాక్సు నెం 154 బొంబాయి

ఇండియా 'టీ' చే



దేహమును కాపాడుకొమ్ము

ఆరోగ్యమే ధనము! సామాన్యమాటలైయుండినను ఎంతో వాస్తవము. వ్యాధి రాకుండ చేయుటకు మాత్రము కాదు, సహజముగా నారోగ్యముగా నుండుటకున్ను ఇండియా యొక్క శీతోష్ణస్థితిలో శ్రమ పరిహారార్థమునకును దినము కొన్ని కప్పులు 'టీ' త్రాగడమే మిక్కిలి గూఢకళలవు కావున దేహమునకు తగినంత నిమ్ము, యదే శ్రమపరిహారి చేయు ల్గజేయునది గాను యుండు ఇండియా 'టీ'



'టీ' చేయు క్రమము

శుభ్రమైన వేడికెటిల్ లో [illegible] వేడివేన్నీళ్ళు [illegible] ప్రతి యొక్కరికిన్ని మొత్తముగా నొకస్పూను యదికము గాను [illegible] వేసి, బాగా [illegible] కప్పులలో పోసి [illegible]

భారతీయ గౌరవము - ఇండియా 'టీ'


---

## భగవాన్ లాల్ నారాయణ్ జీ

అత్తరు వ్యాపారులు

మస్జిద్ రోడ్డు, హైద్రాబాదు

మా వద్ద అన్ని విధములైన స్వదేశీ అత్తరు తైలములు, అగరుబత్తీలు, కుంకుమపువ్వు, చాయ డబ్బీలు జర్దా మొదలగునవి అమ్మబడును.

# స్పెయినులో యుద్ధము

స్పెయినులో ప్రభుత్వముతో విప్లవకారుల యుద్ధము "చావుచావక కష్టమైనదిగను" సాగుచున్నది ప్రభుత్వము వారు మరి లోయున ప్రదేశములను కాపాడుకొనుటకై [illegible] రచుచున్నారు విప్లవకారులకు మాడ్రిడు ఇంకను వశము కాలేదు.

విప్లవకారుల సన్నాహములు సంపూర్ణముగ సఫలమైనట్లు కనబడుటలేదు. డిసెంబరు ౨౪ వ తేదీ రాత్రి [illegible] జరిగిన యుద్ధములో ప్రభుత్వ సేనలే విజయమంది అరిపకో పౌజిలో [illegible] మార్గములకు [illegible] రాజమార్గము నేర్పరచినట్లు ప్రకటింపబడినది. అయిదు ఆయుధపు మోటారులు వారలకు చిక్కినటు తెరాయు [illegible] ౨౭ వ తేదీనాడు విప్లవకారులు ప్రభుత సేనలనుండి ౫ టాంకులను [illegible] కొని ఆవిరయ్యాదేశపు టాంకులను [illegible] జనవరి ౨ వ తేదీనాడు కార్డోబా రాష్ట్రములో [illegible] ఘోరయుద్ధము జరిగెననియు విప్లవకారుల సేనలతో జర్మనీదేశపు [illegible] ౨౫ మైళ్లదూరమునవున్న మాటోస్ గ్రామమువరకు ప్రభుత్వ సైనికులు వెళ్లిరనియు ప్రభుత్వము వారు ప్రకటించిరి. డిసెంబరు ౩౦ వ తేదీనాడు ౩౫ [illegible] విప్లవకారుల సైనికుల సామగ్రి [illegible] మాడ్రిడునకు వచ్చుచుండగా ప్రభుత్వ సైనికులు [illegible] ధ్వంసము చేసినట్లు ప్రభుత్వమువారు ప్రకటించినారు. జనవరి ౧ వ తేదీనాడు అర్ధరాత్రివేళ [illegible] సంప్రదాయము ననుసరించి ౧౨ గంటలు కొట్టునప్పుడు [illegible] పండ్లు తినుచున్న మాడ్రిడు పౌరులపై విప్లవకారులు బాంబులను వేసిరి [illegible] యుద్ధరంగమున తమకు విజయము కలిగెననియు [illegible] పై మైళ్లదూరమునవున్న [illegible] నగరము [illegible] మైనదనియు విప్లవకారులును అరగాను ప్రాంతమున రెండు గ్రామములు తమవశమైనవని ప్రభుత్వమువారును జనవరి ౨ వ తేదీ ప్రకటించిరి. జనవరి ౩ వ తేదీనాటి రాత్రియంతయు విప్లవకారులు మాడ్రిడునగరముపై తుపాకిగుండ్లవర్షము కురిపించిరి. [illegible] విమానములైదు పైనుండి బాంబులను వేసినవి. మరణించిన వెందరో చెప్పబడలేదు. తటస్థదేశముగ నుండుటకు ఫ్రాంకో గారు అంగీకరించిన ప్రదేశమందే ఈ బాంబులు వేయబడినవి. ఈ ప్రదేశము పై బాంబులు వేయుటకిదియే ప్రథమము. జనవరి ౪ వ తేదీనాడు మాడ్రిడునగరమున అన్ని యుద్ధరంగములలోను సేనల నెదిరించి విప్లవకారుల సేనలు ఘోరయుద్ధము జరిపినవి.

జనవరి ౩ వ తేదీ ౪ వ తేదీలలో యుద్ధము లక్షలసేనలుగా విప్లవసేనలు మాడ్రిడునకు రెండు మైళ్లు చేరువయైనట్లు విప్లవకారులు ప్రకటించినారు. నగరమునకు వాయువ్యదిక్కున [illegible] రోడ్డు ప్రక్కన ౧౫ మైళ్లవరకు ఈ సేనలు ఆక్రమించుకొని అటునుండి పదమటికి పోయిన జరామా [illegible] నుండి వల్లమోరిలో గ్రామమువరకు ఆక్రమించుకొనెను. ఇసో [illegible] కొన్నారోడ్డు కలియుచోట ఒక గ్రామమును పట్టుకొనినారు. దీనివలన ప్రభుత్వసేనలకు మాడ్రిడుతో సంబంధము తెగునని ఆశించుచున్నారు. గ్వాడలామా కొండల వద్ద బయలుదేరి వచ్చుచున్న విప్లవసేనలతో కలిసికొనుటకై ఇంకను ఉత్తరముపైపు ప్రయాణము సాగించెను. ఈ వద్ద పది మైళ్లలో ప్రభుత్వ సేనలు టోరిలోడౌను [illegible] గను వ్యాపించియుండుటచే రెండు వైపులనుండి విప్లవసేనలు వీటిని ఆవరించుకొనిరి. [illegible] ప్రభుత్వసేనలు ఈశాన్యదిక్కునకు ప్రయాణము చేయుచు విప్లవసేనల నెదుర్కొనుచుండెను. ఉత్తరమునకు పోవుచున్న విప్లవకారుల సేనలు జనవరి ౫ వ తేదీనాటికి ఎస్కోరియలు రోడ్డు చేరి ఆ ప్రాంతమందు ప్రధానస్థానమని చెప్పదగిన [illegible] వశపరచుకొనెను. మాడ్రిడుకు సమీపమున నున్న [illegible] ప్రాంత్యమున ప్రభుత్వసేనలు విప్లవకారుల సేనలను జనవరి ౫ వ తేదీనాడు ఎదిరించి ఓడిపోయెను. ౭౦౦ మంది విదేశీయులు [illegible] పడియుండెను. కాని స్పెయిను ప్రభుత్వసేనలలో విదేశీయులు అధికముగనున్నారని విప్లవకారులు ప్రకటన గావించిరి.

ఇంతేకాక మరలబెసీనియాలో జరిగిన తమాషాను విప్లవకారులు ప్రారంభించినారు. ప్రభుత్వపక్షమునకు చేరిన ౨౫౦ మంది సైనికులు జనవరి ౪ వ తేదీనాడు తమ పక్షము చేరిరనియు ఇట్లే ప్రతిరోజూను కొందరు చేరుచున్నారనియు వారు ప్రకటించిరి. జనవరి ౫ వ తేదీనాడు మలాగనగరముపై బాంబులు వేయుటచే ౧౫౦ మంది మరణించిరనియు దాదాపు ౩౦౦ మందికి గాయములు తగిలెననియు వార్తలు వచ్చియుండెను కదా. దానికి ప్రతిక్రియగముగ ప్రభుత్వాధికారులు తమవద్ద చిక్కియున్న విప్లవకారులలో ౧౫౦ మందిని తుపాకులతో కాల్చి వంపిరట.

[illegible] స్పెయినులో [illegible] చలిగాపరిణమించి గడువు [illegible] యుద్ధము సాగవలెనని విప్లవకారులు తలచుచున్నట్లున్నది. ౧౫ వ తేదీనాడే [illegible] వచ్చియుండెను. కాని జనవరి ౬ వ తేదీనాడు మరల యుద్ధము ప్రారంభమై అట్లాంటికమునుండి విజ్ఞానమును కందుకగొని ఫాజాలాండిలాఫ్రా, లాగ్రస్ జాస్ రంగములలో యుద్ధము ఘోరముగ జరిగెను. ప్రభుత్వమువారు ఎంతో పోరాడి కుడికి విప్లవకారులసేనలను తరుముగొట్టిరి. మాడ్రిడు నగరములో సాధారణపౌరులందరు ఉండుటవల్ల యుద్ధమును ఎక్కువసామానముతో నడుపుటకు ఆటంకము కలుగుచున్నది. కావున ప్రభుత్వమువారు సైనికేతరులనందరిని నగరమునుండి బయటికిపంపివేయుచున్నారు.

ఫ్రాన్సు స్పెయిను సరిహద్దులవద్దనున్న మకరా పోర్టికో నగరములపై విప్లవకారుల యుద్ధనౌకలు రెండు జనవరి ౫ వ తేదీనాడు తుపాకిగుండ్లవర్షము కురిపించెను. కార్డోబా రంగమున విప్లవకారులు ప్రభుత్వసేనలనుండి ఒకరష్యా టాంకును, ౭ మరఫిరంగులను, ౩౦౦ తుపాకులను కొంత మందుసామాగ్రిని వశపరచుకొనినట్లును, ఆ సేనలను ప్రభుత్వ [illegible] ఖైదీలుగా పట్టుకొనినట్లును గడచిన కొలదిరోజులలో ౪౦౦ మంది ప్రభుత్వసైనికులు తిరుగుబాటుదారులపక్షము చేరినట్లును జనవరి ౫ వ తేదీనాటి [illegible] నగరముల [illegible] మైళ్లవిస్తీర్ణముగల [illegible] జనవరి ౭ వ తేదీనాడు [illegible] ముఖ్యభాగమందు ఇండ్లపై [illegible] బాంబులను విప్లవకారులు వేసిరి. [illegible] అన్నియు తటస్థప్రదేశములై [illegible].

జనవరి ౧౧ వ తేదీనాడు మాడ్రిడు నగరములో విశ్వవిద్యాలయ భవనములున్న ప్రాంతమందు ప్రభుత్వసేనలే విజయమందినవి. మాడ్రిడు నగరమందు జనసంఖ్య గాఢముగనున్నందున జనవరి ౧౧ వ తేదీనాటివరకు ౬౫ [illegible] మంది పంపివేయబడిరి. దినమునకు ౧౦ వేలమంది నగరము బయటికి పంపివేయబడుచున్నారు. ఇదే తేదీనాడు [illegible] నగరమున అల్లరులుజరిగి ౨౦౦ మంది మరణించినట్లు చెప్పుచున్నది.

జనవరి ౧౫ వ తేదీనాడు విప్లవకారుల [illegible] నగరము వశమాయెను. ఆనగరముపై యుద్ధనావలనుండియు విమానములనుండియు తుపాకిగుండ్లు, బాంబులు అధికముగా ప్రయోగింప డగా నగరమందెక్కువభాగము ధ్వంసమాయెను. మలాగ నగరముమీదకూడ యుద్ధనావలనుండి బాంబులు వేయగా ప్రభుత్వము వారి వైమానికులు బాంబులువేసి వాటిని తరుముగొట్టిరి.







హిజ్‌మాస్టర్సు వాయిస్ గ్రామఫోనులలో

## తగ్గింపు ధరలు

| పేరు | మాడల్ నంబరు | మొదటివెల | తగ్గింపువెల |
| --- | --- | --- | --- |
| పోర్టబుల్ | ౧౦౨ | రు ౧౧౦ లు | రు ౯౦ లు |
| రంగులలో ఉద్దము కప్పుగ | | ,, ౧౧౦ ,, | ,, ౯౦ ,, |
| మంచి పెట్టెలలో | | ౧౧౦ | ,, ౯౫ ,, |

అన్ని రకముల తెలుగు గ్రామఫోను రికార్డులు మావద్ద దొరకును

స్త్రీలువచ్చి చూచుటకు ప్రత్యేకమగు ఏర్పాటుగలదు.

బి. జి. చిమల్గి

జాంబాగు, హైదరాబాదు దక్కన్.



బిడ్డల

లివరు అండ్ స్ప్లీన్ వ్యాధులకు

# లివర్ క్యూర్

వాడుడు. ఇది అమోఘమైన చికిత్స

డాక్టరు జమ్మి వెంకటరమణయ్యగారి

లివర్ అండ్ స్ప్లీన్ స్పెషలిస్టు,

[illegible] మదరాసు.


ఏజంట్లు:

[illegible] & కో.



మీవస్త్రములెంత జాగ్రత్తగా ఉంచుతారండీ!

"అవును అందుకనే ఎప్పుడు 501 సబ్బుతో వాటిని ఉతుకుతూ ఉంటాను"




టాటాఆయిల్ మిల్సు కంపెనీ డిపార్టుమెంటు

యూసఫ్ బిల్డింగు మహేరాజుగంజి

హైదరాబాదు దక్కన్



501 Soap

డబ్బు / బట్ట / పని } నఆదా చేయును

టాటాఆయిల్ మిల్సుకో, లిమిటెడ్ తాతా పూర్ అండ్ బొంబాయి.

## నైజాం రాష్ట్రమునందు ఆముదపు పంట

### భారత దేశమునందు ఎక్కువ పండించు రాష్ట్రము

గత డిశంబరు నెలలో నైజాం వ్యవసాయశాఖ పత్రికయందు శ్రీ అరుణ్ ఖుర్షీదు గారు [ఎకనామిక్ బాటనిస్టు] హైదరాబాదు సంస్థానమునందు "నిజాం రాష్ట్రమునందు ఆముదపు పంట" ను గూర్చి ఉపన్యసించియుండిరి ముఖ్యభాగము దిగువ నుదహరించబడుచున్నది —

"హైదరాబాదు సంస్థానమునందు సేద్యము చేయబడునంత ప్రదేశమునందు ఆముదము పైరును భారతదేశమునందలి యేయితర రాష్ట్రమునందైకాని, లేక యేయితర భారతదేశ స్వదేశసంస్థానములందైకాని సేద్యము చేయబడదు. భారతదేశమునందు ఆముదపుపైరు ౧౫ లక్షల యెకరముల విస్తీర్ణప్రదేశమునందు సేద్యము గావింపబడుచున్నది ఇందు మన సంస్థానములో ఎనిమిదిలక్షల ౫౦ వేల యెకరముల విస్తీర్ణప్రదేశమువరకు [అనగా భారతదేశమునందు ఆముదపుపంట విస్తీర్ణప్రదేశమునందు ప్రతి ౧౦౦ ఎకరములకు ౫౬ యెకరముల ప్రదేశము] ఆముదపుపంటపండింపబడుచున్నది ఇంతేకాక భారతదేశమునందు ఒకలక్ష కలుపుదియారువేల టన్నుల ఆముదపు పైరు పండింపబడుచున్నది దీనిలో మనరాజ్యమునందు ౬౫ వేల టన్నుల ఆముదపుపంట అనగా హిందూస్థానమునందు పండింపబడెడి పంటలో సగము పండుచున్నది. ఈ పంటధరలు పడిపోయిన యీకాలమునందు — సుమారు [ఎకరం పొండ్లది]పదునాలుగు రూపాయలపొవ్వున ఎనుబది లక్షల రూపాయిలగుచున్నది

ఆముదపుపైరు మనరాష్ట్రమునందు తెలంగాణా ప్రాంతములోని మహబూబునగరము నల్లగొండ వరంగలు నిజామాబాదు మెదకు జిల్లాలలోను పశ్చిమదిశలోని ఆదిలాబాదునందును యెక్కువగా వ్యాపించియున్నది. ఇంతేకాక మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతములందు గూడ స్థానికావసరములను గమనించుచు కొంతవరకు సేద్యము చేయబడుచున్నది. పైన సూచింపబడిన జిల్లాల వాతావరణము ఎండకాలమునందుష్ణముగను వానకాలమునందు సమముగను, చలికాలమునందు చాలచలిగానుండును. ఈ పంట విస్తారముగుట్టియు ఇసుకతో కూడుకొనియుండునట్టియు చేలయందు సేద్యము గావింపబడును. ఇది సేద్యము చేయబడు భూమి సమముగానుండక మిట్టపల్లములు గలదిగానుండును ఇంతేకాక తరుచు ప్రాంతము లలో చేలయందురాళ్లు గుండ్లుగూడనుండును

సాధారణముగా కృషికుడు అన్నిపైరులను సేద్యము గావించినప్పుటి ఆముదము పైరును గూడ సేద్యముగావించును కానిదీని గురించి ప్రత్యేకశ్రద్ధను వహించుడు. ఈ కారణమున ఆముదపు చెట్లతో పాటు యితర ఆకు పచ్చెట్లుగూడ పెంపొందును, ఇంతేగాక పశువులుగూడ యీచెట్లపత్రములను కోవునవే భూమి యొక్క విస్తారత్వము పైరుపైగూర్చి అశ్రద్ధ వలన పైరు సంభవించిపోవును పంటదిగుబడి కగల రెండుకారణములతో విదిచేయుకక మొత్తము పై మనరాష్ట్రమునందు యెకరమునకు ౨౦౦ పౌండ్లపంటపండును దీనికిభిన్నముగా సీలోనులో వేయిపౌండ్లును కేన్యాలాండులో వేయిమున్నూరుపౌండ్లును యెకరము ఒక్కింటికి పండుచున్నది రెండవముఖ్యకారణము ఇచటి భూమి విస్తారమైయుండుటయు సేద్యము గావించుటకు ప్రధానము ముఖ్యమైనగా నుండక పోవుటయు పైరుయున్నది ఇంతియుకాక సేద్యము చేయుటకుపయోగించెడి విత్తనము పాతదై పనికిరానిదిగానుండుటయేగాక ఉత్తమతరగతికి చెందినదిగానుండదు ఈకారణములచేతనే కృషికునికి ప్రతిఫలము చాలతొద్దిగా లభించుచున్నది

రైతులకు నష్టముగలిగించుచున్నట్టియు విషయమునుగూర్చి మనవ్యవసాయశాఖవారు ప్రత్యేకశ్రద్ధ వహించుచున్నారు లాభదాయకమగునట్టియు పంటను దిగుబడి యెక్కువ నొసగునట్టియు విత్తనమును సంపాదించుటకు వీరు కృషిచేయుచున్నారు ఈకార్యము ప్రత్యేకనిపుణుని స్వాధీనము గావింపబడినది వీరు మనరాష్ట్రమునందుగల పదునేను విధములగు విత్తనములను బొంబాయిరాష్ట్రమునందలి ౨౫ విధములగు విత్తనములను సమకూర్చి వేరువేరుగా సేద్యము చేయించి లాభదాయకమగు విత్తనమును కనుగొనుటకు ప్రయత్నించుచున్నారు ఇంతేగాక భారతదేశమునందు సేద్యము గావింపబడుచున్న ౧౨౫ విధములగు విత్తనములను వ్యవసాయశాఖవారు తెప్పించి హిమాయతుసాగరు ప్రభుత్వవ్యవసాయక్షేత్రమునందు ఆచరణరూపముగా పరిశీలించుచున్నారు త్వరలోనే వీరిపరిశోధన సఫలీకృతము కాగలదని ఆశింపబడుచున్నది."

— —

# ZANDU

## Pharmacuetical

### *Works Ltd , P. O. Box 5513, Bombay*

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిలభారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానింపబడినవి అన్నిరకముల ఔషధములు గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమందంతటను బహుళముగా వాడబడుచున్నవి

## ద్రాక్షాసవము

నరములకు బలమిచ్చు రుచిగలపానీయము శ్వాసకోసములకు బలమిచ్చి దగ్గు, ఆయాసము మలబద్ధము తొలగించును త్రాగుడు యొక్క అలవాటును తొలగించును

౧౪ పౌను బీజ. రు ౨-౦-౦

౧ పౌను బి జి రు ౧-౹-౹

౪ పౌను బి జి రు ౦-౧౪-౦





## మలేరియా మిక్శ్చర్

చలివిడుపు జ్వరములకు గొప్ప నివారిణి కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును (ప్రతిఖురాకును గుణమివ్వగలదని గ్యారంటీ నిచ్చును )

౧ బుడ్డి కి రు ౦-౧౩-౦

వి పి ఛార్జీలు ప్రత్యేకము.

## కేసరీజీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము నపుంసకత్వము పోగొట్టి బలమును, ఉత్సాహమును కలుగజేయును. పథ్యములేనిమందు క్షయ మొదలగువ్యాధులకు అద్భుతనివారిణి

౧ పౌను బీజ రు ౫-౦-౦ ౪ పౌను బీజి రు ౨-౧-౬

౦౹౦పౌను బి జి రు ౧-౯-౦

సోల్ ఏజంట్లు—డి. జె. పారెఖ్ అండుకో

జుమ్మామస్జిద్‌వద్ద, సికింద్రాబాదు (దక్కన్)

బ్రాంచి—డి జే. పారెఖ్ అండుకో.

సుల్తానుబజారు, హైదరాబాదు - దక్కన్

## పాలిసీలు హాలీ నాణెములో ఇవ్వబడును

స్టార్, పాలిసీలు రద్దుకానేరవు పట్టాలు హాలీలో జారీచేయబడును అపాయకాల విస్తరణ, ఆకస్మిక ప్రమాద మరణమువల్ల రెండింతల లాభము, శాశ్వత అశక్తతలాభములు, సరళమైన సరెండరువిలువలు, గ్యారంటీచేయబడిన బోనసులు యింకను యెన్నియో లాభములు గలవు వివరములకు వ్రాయుడు

## స్టార్ ఆఫ్ యిండియా ఐ అండ్ జి అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి — హనుమకొండ (దక్కను)

పి. యస్ శాస్త్రి,

డివిజనల్ ఆర్గనైజర్ — పనుపులేన్న ఏజంట్లు కావలెను—

నైజాంరాష్ట్రమునకు

## ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

ఫుల్ సూటింగ్సు, ఫుల్ అండ్ కాటన్ సాక్సు, గ్లౌజస్ మొదలైన అన్ని రకములు కాటన్ అండ్ సిల్కులలో, ఫ్రాక్సు అన్నిరకములు, సిల్కు అండ్ కాటన్ [illegible], ఫెల్ట్ హోల్డింగ్, స్ట్రా హోల్డింగ్, సాలార్ జంగ్ షేప్, కాశ్మీర్ ఫుల్ [illegible] అన్నిరకముల టోపీలు సిద్ధముగా దొరకును

ముఖ్యముగా గమనింపుడు—ఆర్డర్లపై కోరినప్రకారం టోపీలను యిరువదినాలుగు [illegible] తయారుచేసి యియ్యగలము.

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

[illegible]బజార్, సికింద్రాబాద్ (దక్కను)

తన మాతృభాషా జ్ఞానము లేని భారతీయుని ఏమనవలెను? అతనిని భారతీయుడని చెప్పదగునా?

# గోలకొండపత్రిక

# GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

Vol 11. | Monday 25—1—1937 | No. 71


త్రివేంద్రం జనవరి ౧౮


ఇక్కడనేడు సాయంకాలము శ్రీగేదు మైదానమునందు బహిరంగసభ జరిగినది అతి విశాలమగు నా మైదానమంతయును వేలకొలది ప్రజలతో నిండిపోయినది గాంధి మహాత్మునకు సన్మానపత్రము నర్పించుటకే యీ గొప్పబహిరంగసభ జరిగినది

ఏనుగులమీద మహారాజాగారి పటమునుంచి పతాకములనుధరించి ఊరేగించుచు అన్ని ప్రాంతములనుండి ...

## మహాత్మునికి, తిరువాన్కూరు మహారాజుకు హరిజనుల సన్మానములు



గాంధిమహాత్ముడు



తిరువాన్కూరు మహారాజాగారు


(ప్రతులన్నియు ఖర్చగుటచే అలసించి యిప్పుడు "హిందువుల పండుగలు" గ్రంథము దొరకలేదని నిరాశ చెందుచున్నారు)

అట్లాగే

ఆలసించి నిరాశ చెందకుడు!

నిజాంరాష్ట్రపరిపాలనము

ఇక ౧౦౦ ప్రతులుమాత్రమే యున్నవి

౧౦౦ పుటలు — ధర ౬ అణాలు

కొంతకాలములో ప్రతులన్నియు ఖర్చైన మరల విచారించిన ఫలమేమి?

రెండుప్రతులకన్న ఎక్కువతెప్పించువారికి వి. పి. గా పంపబడును ... టప్పాటిక్కెట్లు పంపవలెను దొరకుచోటు "మేనేజరు గోలకొండపత్రిక"

రాబోవు గ్రంథము

జాగీర్లపరిపాలన

ఇందు వాయిగాలు, సంస్థానములు, జాగీర్లు, వీని వివరములు ... కారములు అన్నియు విపులముగా ...



Printed and Published by G, Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Dn.